తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి
బుధవారం
20 మార్చి 2024
పేజీలు : 08

## ఆన్లైన్ లో ఆటలు.. ఛిద్రమవుతున్న జీవితాలు

# పల్లెలనూ తాకిన ఆన్లైన్ మహమ్మారి

వివరాలు 6లో..



కల్యాణ మహోత్సవ కార్య క్రమానికి

### చెన్నకేశవస్వామి ఆలయం ముస్తాబు



వార్తా 2లో..

### అక్రమ మద్యం పట్టివేత



వార్తా 6లో..

### ఎన్నికల కోడ్ నేపథ్యంలో వాహనాల తనిఖీ


**మునుగోడు మార్చి19(జనంసాక్షి):** ఎన్నికల కోడ్ అమలు నేపథ్యంలో వాహనాలు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు మునుగోడు ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. మునుగోడు మండలం గూడపూర్ వద్ద మిగతా 2లో..



## ఎన్నికల వేళ రాజకీయాలను శాసిస్తున్న

# "రూపాయి"

ఎన్నికల వేళ ఎవరు ఏ గోడ దూకుతారో అంతు చిక్కని వైనం
- కింది స్థాయి నాయకుల తీరుతో తల పట్టుకుంటున్న నేతలు
శత్రువులు మిత్రులుగా.. మిత్రులు శత్రువులుగా మారుతున్న తరుణం



**ఖమ్మంజిల్లా బ్యూరో, మార్చి 19 (జనంసాక్షి):** "మావాడు నాకు బాగా విశ్వాస పాత్రుడు.. మేం ఒకే కంచంలో అన్నం తిన్న అనుభవాలున్నాయి.. నేను రాజకీయంగా ఏ నిర్ణయం తీసుకుంటే ఆ నిర్ణయాన్ని శిరసావహిస్తూ మావాడు భుజం మోపుతాడు.. నేను ఎంత చెబితే అంత.. నా మాట జవదాటడు.. ఎన్నికల్లో నాకు మా వాడు కుడి భుజంలా మారి అన్ని కార్యాలు నెరవేరుస్తాడు.." రాజకీయ నేతలు ఇలా తమ అనుయాయుల గురించి గొప్పగా చెప్పడం చూస్తుంటాం. కానీ ఇలాంటి మాటలు ఇప్పుడు మార్కెట్లో విలువ లేనివిగా మారిపోతున్నాయి. ఎన్నికల వేళ "నమ్మకం" కాస్త "అమ్మకం"గా మారిపోతున్నాయి. అత్యంత విశ్వాసపాత్రులుగా మెలిగిన నాయకులు, కార్యకర్తలు సైతం తమ నేతలకు హ్యాండ్ ఇచ్చి ప్రత్యర్థి గూటికి చేరుతున్న వైనం మనం చూస్తున్నాం. ఎన్నికల వేళ ఈ పరిస్థితి మరింత వేగం పుంజుకుంది. ఫలితంగా ఎన్నికల్లో పోటీ పడుతున్న నేతలు ఎవరిని నమ్మాలో ఎవరిని నమ్మకూడదో అంతుచిక్కని అయోమయ పరిస్థితిలో పడిపోతున్నారు. ఉదయం జరిగిన సమావేశంలో ఒక రాజకీయ నేత పక్కన కనిపించిన ఒక అనుచరుడు సాయంత్రానికి ప్రత్యర్థి పార్టీ గూటిలో ప్రత్యక్షమవుతున్నాడు. అత్యంత నమ్మకంగా విశ్వాసానికి మారుపేరుగా చెప్పుకునే నాయకులు సైతం నేతలకు వెన్ను చూపుతున్నారు. మరికొందరు ఎన్నికల్లో ప్రజా ప్రతినిధులుగా ప్రజల చేత ప్రాతినిధ్యం పొంది కూడా సాధారణ ఎన్నికల వేళ ప్లేటు ఫిరాయిస్తూ ప్రత్యర్థులను ఆశ్రయిస్తున్నారు. ఖమ్మం జిల్లాలో ఇది అత్యంత సర్వసాధారణంగా మారిపోయింది. ఆంధ్ర, తెలంగాణ సరిహద్దు ప్రాంతంగా ఉండే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రాజకీయం ఎవరూ ఊహించని వైవిధ్యతను సంతరించుకుంటుంది. ఒకే ప్లేటులో చేతులు కడిగి.. చుక్క, ముక్క సోడాతో స్నేహబంధం పెనవేసుకున్న పెద్దలను సైతం తమ కింది స్థాయి అనుయాయాలు క్షణాల్లో మోసం చేస్తూ రాజకీయ మిగతా 2లో..

## కల్యాణ మహోత్సవ కార్య క్రమానికి చెన్నకేశవస్వామి ఆలయం ముస్తాబు

చింతకాని ,మార్చి19 (జనం సాక్షి)
చింతకాని మండల కేంద్రంలోని చెన్నకేశవస్వామి దేవాలయంలో శ్రీ భూ, నీలాదేవి సమేత శ్రీ చెన్నకేశవస్వామి వారి కల్యాణం ఈ నెల 25 న సోమవారం జరగనుంది. కల్యాణ మహోత్సవ కార్య క్రమానికి దేవాలయ అధికారులు ఆలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. గురువారం నుండే కల్యాణోత్సవ కార్యక్రమాలు మొదలైతాయి గురువారం నుంచి ప్రారంభమై ఆరు రోజుల పాటు జరుగుతాయని ఆలయ కార్యనిర్వా హణాధికారి చుండూరు రామకోటేశ్వరరావు తెలిపారు. మొదటి రోజు తొళక్కం ప్రారంభం, నాలాయిర, దివ్యప్రబంధం అధ్యయనోత్సవం, తీర్థప్రసాద గోష్ఠి. శుక్రవారం తిరువాయిము సేవాకాలం.ఆరగింపు, తీర్థప్రసాద వినియోగం స్వామి ఆరాధన, విష్ణు సహస్రనామ స్తో త్రపారాయణం. దివ్యప్రబంధ సేవాకాలం శనివారం ఆరాధన, తీర్థప్రసాద వినియోగం, ఆరగింపు, తీర్థప్రసాద వినియోగం, ప్రబంధ పారాయణం, నమ్మాళ్వార్ల పరమపదోత్సవం, తీర్థప్రసాదగోష్ఠి, బ్రహ్మోత్సవం ప్రారంభం అంకురార్పణ. ఆదివారం మూర్తి కుంభస్థాపన, అగ్ని ప్రతి పన, మూల మంత్ర హెరీమం, ధ్వజారోహణం, గరుడముద్ద(సంతానం కోసం ), చతుస్థాన అర్చనలు, దేవత ఆహ్వానం, బలిహారణ, సోమవారం ఉదయం స్వామివారికి సుప్రభాతసేవ, ఎదుర్కోళ్ల ఉత్సవం అనంతరం రాత్రి 8 గంటలకు స్వామివారి కల్యాణాన్ని వేదపండితులు అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. అనంతరం ఆలయంలో అన్నదాన కార్యక్రమానినిర్వహించనున్నట్లు తెలిపారు.మంగళవారం చతుస్థాన అర్చనలు, బలిహారణ, మహా పూర్ణా హుతి, ద్వాదశ సేవలతో చెన్నకేశవస్వామి కల్యాణ మహెరీత్సవాలు ముగియను న్నాయి. స్వామివారి కల్యాణ మహోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కార్యనిర్వాహణాధికారి చుండూరు రామకోటేశ్వర రావు కోరారు. ఈ కార్యక్రమం లో జూనియర్ అసిస్టెంట్ సిద్దెల నాగరాజు, ఆలయ పూజారి తదితరులు పాల్గొన్నారు. తెలిపారు. మంగళవారం చతుస్థాన అర్చనలు, బలిహారణ, మహా పూర్ణా హుతి, ద్వాదశ సేవలతో చెన్నకేశవస్వామి కల్యాణ మహెరీత్సవాలు ముగియను న్నాయి. స్వామివారి కల్యాణ మహోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కార్యనిర్వాహణాధికారి చుండూరు రామకోటేశ్వరరావు కోరారు. ఈ కార్యక్రమం లో జూనియర్ అసిస్టెంట్ సిద్దెల నాగరాజు, ఆలయ పూజారి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల వేళ రాజకీయాలను శాసిస్తున్న "రూపాయి"

శత్రు సైన్యంలో చేరిపోతున్నారు. "నేను మా నేతకు విశ్వాస పాత్రుడను.. ఆయన ఇంటి ముందు కుక్కలాంటివాడిని.. నేను రాజకీయంగా ఇలా బతుకుతున్నానంటే దానికి మా రాజకీయ నేత పెట్టిన భిక్షే అసలు కారణం.. ఆయనను విడిచి నేను ఎప్పటికీ ఇతరుల పక్షంలో చేరను.. నా గొంతులో ప్రాణం ఉన్నంతవరకు నేను ఆయనకు విశ్వాసపాత్రుడను.." అంటూ కబుర్లు చెప్పే నాయకులు, కార్యకర్తలు సైతం గంటల వ్యవధిలోనే తమ మనసు మార్చుకుని ప్రత్యర్థులుగా ఉన్న నేతల పంచన చేరిపోతున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ రాజకీయంగా ఇలాంటి అలజడులు సర్వ సాధారణంగా మారిపోతున్నాయి. ఇలా పార్టీని ఫిరాయిస్తూ నమ్మిన వారిని విభేదించి ప్రత్యర్థుల పంచన చేరుతున్న పరిస్థితితో రాజకీయ నేతలు తలలు పట్టుకుంటున్నారు. ఎన్నికలు ముంచుకొస్తున్న వేళ ఇలాంటి ధోరణులు వారిలో ఆందోళన కలిగిస్తున్నాయి. ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు తమ ప్రత్యర్థులను దెబ్బ తీసేందుకు ఎన్నికల్లో విజయం సాధించేందుకు అనేక రకాల ఎత్తులు, పై ఎత్తులను వేస్తున్నారు. ఈక్రమంలో భాగంగానే గోడ మీద పిల్లుల్లా ఉంటున్న నాయకులు, కార్యకర్తలకు సొమ్ములు లేక పదవులు ఆశ చూపి తమ పార్టీలోకి లాక్కునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. ఎన్నికల ప్రజా క్షేత్రంలో పై ఎత్తు సాధించేందుకు గుట్టలు గుట్టలుగా డబ్బులను నెరవేసేందుకు సిద్ధపడుతున్నారు. నేతకు అత్యంత విశ్వాస పాత్రులుగా ఉండే నాయకులను నయానో, భయానో మభ్యపెట్టి తమ వైపునకు లాక్కొనే ప్రయత్నాలు ఊపొందుకున్నాయి. ఈ స్థితి అభ్యర్థులను ఉక్కిరి బిక్కిరి చేస్తోంది. అధికార టీఆర్ఎస్ పార్టీ తొమ్మిదేళ్లుగా రాష్ట్రాన్ని ఏలిన నేపథ్యంలో ఈసారి అధికార మార్పిడి అనివార్యం అన్న వాదనలు ఊపందుకున్నాయి. ఈ క్రమంలో ఆ పార్టీలో పదవులను సైతం అనుభవించిన నేతలు కూడా ప్రధాన ప్రత్యర్థి పార్టీ అయిన కాంగ్రెస్ వైపు గోడమీద పిల్లులాగా చూస్తున్న పరిస్థితి సర్వసాధారణంగా మారిపోయింది. ఎన్నికలు సమీపిస్తున్న వేళ అభ్యర్థుల్లో గుబులు పుట్టిస్తున్న ఈ రాజకీయ పరిస్థితిని కేవలం "రూపాయి" శాసిస్తోంది.

## 108 ఈ,యం,టీలకు శిక్షణా తరగతులు

ఆళ్లపల్లి మార్చి19
( జనం సాక్షి)



ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సంస్థ ఆధ్వర్యంలో గత వారం రోజులుగా జిల్లా కేంద్రంలోని రామవరం రైతు వేదికలో ప్రోగ్రాం మేనేజర్ భూమా నాగేందర్ ఈఎం ఈ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో జిల్లా పరిధిలో వివిధ మండలాలలో 108 లో అత్యవసర సేవలు అందిస్తున్న, ఈ ఎంటిలకు శిక్షణ తరగతులు జరుగుతున్నవి. ఈ శిక్షణ కార్యక్రమంలో ఈఎంటీలకు ప్రథమ చికిత్స వైద్యం తదితర అంశాలపై గజేందర్ ప్రమోదులు పూర్తిస్థాయిలో శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ మేరకు ఆళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన పరమ ఆకాష్ ఈ శిక్షణ తరగతుల్లో పాల్గొని అత్యుత్తమ ప్రతిభను కనబరిచినందుకుగాను, సర్టిఫికెట్ను అందుకోవడం జరిగింది .ఈ సందర్భంగా ప్రోగ్రాం మేనేజర్ భూమా నాగేందర్ ఈఎంఈ దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ... 108 సిబ్బంది అత్యవసర సేవల విభాగంలో కీలక పాత్ర వహిస్తున్నారని కనుకనే వారికి ప్రతి సంవత్సరం వారం రోజులు పాటు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రమాదాలకు గురైన క్షతగాత్రులను వైద్యశాలకు తరలించే క్రమంలో క్షతగాత్రులకు ప్రథమ చికిత్స అందిస్తూ వారిని సురక్షితంగా ప్రాణాపాయ స్థితి నుండి ఎలా కాపాడాలో ఈ శిక్షణ తరగతులు నేర్పించడం జరుగుతుందని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మండల కేంద్రానికి చెందిన ఈ ఎం టి పరమ ఆకాష్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో 108 సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## షేక్ జాకీర్ హుస్సేన్ నియామకం పట్ల హర్షం

మధిర ఆర్సి,మార్చి19(జనంసాక్షి)
మధిర మండలం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మధిర మండల కో-ఆప్షన్ సభ్యుడిగా షేక్ జాకీర్ హుస్సేన్ గెలుపొందటంతో కాంగ్రెస్ నాయకులు అభినందనలు తెలియజేశారు.. మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురం శెట్టి కిషోర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మధిర మండలంలో కాంగ్రెస్ పార్టీ మొదటి గెలుపని, రాబోయే కాలంలో మధిర మండలం, పట్టణం అన్ని పదవుల్లో కాంగ్రెస్ పార్టీ విజయ డంకా మోగిస్తుందని అన్నారు.. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో 100 రోజుల్లోనే ఆరు గ్యారెంటీ పథకాలను అమలుచేసి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నిలబెట్టుకుంది అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మధిర నియోజకవర్గ శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క నియోజకవర్గంలో లింకు రోడ్లకు 350 కోట్ల రూపాయలు మంజూరు చేసి వెంటనే శంకుస్థాపనలు చేయడం జరిగింది అన్నారు. రాబోయే కాలంలో మధిర నియోజకవర్గం రాష్ట్రంలోనే మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుటకు మల్లు భట్టి విక్రమార్క కృషి చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మొండెం లలిత, ఆవుల తులసమ్మ, ఐలూరి రామ కోటమ్మ, చిలకపర్తి జయరాజు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్, బీసీ సెల్ అధ్యక్షుడు చిలువేరు బుచ్చిరామయ్య, ఐ ఎన్ టి యు సి అధ్యక్షుడు షేక్ బాజీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, నిడమనూరు వంశీకృష్ణ, తలుపుల వెంకటేశ్వర్లు, పతేపరపు సంగయ్య, ఆవుల కిరణ్, కోట డేవిడ్, బుల్లెద్దు రాజేంద్ర ఐలూరి సత్యనారాయణరెడ్డి మైలవరపు చక్రి ,ఆదిమూలం శ్రీనివాసరావు మొదలవారు పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్ నేపథ్యంలో వాహనాల తనిఖీ

ఏర్పాటు చేసిన తనిఖీ కేంద్రం వద్ద మంగళవారం రెవిన్యూ అధికారులతో కలిసి బస్సులు,ఇతర వాహనాలను తనిఖీ చేశారు.వాహనాల తనిఖీకి వాహనాదారులు సహకరించాలని,లేకుంటే చట్టపరం గా తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.వాహనదారులు తప్పనిసరిగా ధృవికరనపత్రాలు కలిగి ఉండాలన్నారు.ఎవరైనా రూ.50వేలకు పైగా నగదు తీసుకెళ్లవద్దని సూచించారు. డబ్బుంటే దానికి సంబంధించిన ఆధారాలను చూపాలని వెల్లడించారు.మద్యం,డబ్బు తరలిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రతీ ఒక్కరు ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలు పాటించి పోలీసులకు సహకరించాలని అన్నారు.

## శ్రీ సిద్ధి వినాయక స్వామి దేవాలయంలో దొంగతనం

మధిర ఆర్ని, మార్చి19(జనంసాక్షి)



ఇటీవల కాలంలో మధిర పట్టణంలో దొంగల హడావిడి ఎక్కువ కావడంతో గృహవాసులకు నిద్ర కరువైంది. ఇటీవల ఒకే రోజు రెండు చోట్ల దొంగలు పడి నగదు, బంగారం దోచుకెల్లగా సోమవారం మరల మధిర వినాయకుని గుడిలో హుండీ లో సుమారుగా 50,000 వరకు కానుకలు దొంగిలిచ్చినట్లు దీనితో పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు దేవాలయ కమిటీ తెలిపారు. మధిర పట్టణ ఎస్సై సంఘటన జరిగిన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు.పోరెన్సిక్ అధికారులు వేలిముద్ర సేకరించారు. ఇటీవల కాలంలో వరుస దొంగతనాలతో మధిర ప్రజలు బెంబేలెత్తుతున్నారు.నాలుగు రోజుల క్రితం జరిగిన దొంగతనాలు మరువకముందే మరొక ఘటన జరగటంతో ప్రజల్లో ఆందోళన రేకెత్తుతుంది. వరస దోపిడీలు, దొంగతనాలు పోలీసులకు సవాల్ గా మారాయి. ప్రజల్లో భయాన్ని పోగొట్టాల్సిన అవసరం పోలీస్ యాక్ట్ ఉంది. దీనికోసం పోలీస్ శాఖ ప్రత్యేక పెట్రోలింగ్ ఏర్పాటు చేయడం, మరియు ప్రత్యేకంగా పోలీస్ గస్తీ ఏర్పాటు చేయడం లాంటి చర్యలతో వరుస దొంగతనాలకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

# శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వర కళ్యాణ మహోత్సవం ను జయప్రదం చేయండి : మేకల మల్లిబాబు యాదవ్

ఖమ్మం ఆర్సి, మార్చి19(జనంసాక్షి):
ఈనెల 22వ తారీకు వరకు జరుగు కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర కళ్యాణ మహోత్సవ కార్యక్రమమును మరియు ఈ సందర్భంగా జరుగు జాతర కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, కొండాయిగూడెం కొమ్మినేపల్లి పండితాపురం భక్త బృందం పిలుపునిచ్చారు. ఈనెల 19 నుండి 22 వరకు పండితాపురం గ్రామంలో శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి కళ్యాణం, సందర్భంగా దేవాలయ అలంకరణ కార్యక్రమాలు, మరియు జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం నీటి వనరులు, వాహనాల పార్కింగ్ స్థలము, వివిధ రకాల షాపులకు స్థల కేటాయింపు ను భక్త బృందం తో కలిసి మల్లి బాబు యాదవ్, పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ పాత్రికేయులతో మాట్లాడుతూ కొన్ని తరాల నుండి దాదాపు 900 సంవత్సరాల నుండి అనాదిగా ఈ గ్రామంలో శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర కళ్యాణం జరుపబడుతూ ఉందని, జాతర కార్యక్రమం పెద్ద ఎత్తున జరుగుతుందని, గతంలో తాళ్ల తిరునాళ్ల గా ప్రసిద్ధి పొందిందని ఈ కార్యక్రమంలో ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం మహబూబాబాద్, నల్గొండ, వరంగల్లు జిల్లాల నుండి భారీ ఎత్తున భక్తులు పాల్గొంటారని తెలిపారు. 19వ తారీకు తోరణాలంకరణ, పెండ్లి కుమారుని చేయుట, 20వ తారీకు ఉదయం 11 గంటలకు మహా అన్నదాన కార్యక్రమం, రాత్రి 12 గంటలకు స్వామి వారి కళ్యాణం, 21వ తారీకు ఊరేగింపు కార్యక్రమం, 22వ తేదీ పూర్ణాహుతి కార్యక్రమంతో జాతర ముగుస్తుందని, ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడటం జరుగుతుందని, పెద్ద ఎత్తున చేపట్టిన ఈ కార్యక్రమానికి, మరియు క్రమశిక్షణ కలిగిన భక్తులుగా జాతరకు వచ్చిన భక్తులకు సకల సౌకర్యాలు భారీ ఎత్తున కల్పిస్తున్న కొండాయిగూడెం, కొమ్మినేపల్లి , పండితాపురం భక్త బృందానికి మల్లి బాబు యాదవ్ అభినందనలు తెలిపారు . ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ సొసైటీ అధ్యక్షులు మేకల మల్లికార్జునరావు, మేకపోతుల మహేష్ బానోతు నరసింహా నాయక్, జక్కంపూడి వెంకటేశ్వర్లు, చల్ల మల్లయ్య, బండి లక్ష్మీనర్సు, తొండల ముత్తయ్య, బండి ఉపేందర్, బద్దల శేఖర్ జలగం శ్రీను, బత్తుల వీరబాబు చల్ల వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## కొండమల్లేపల్లి నూతన తహసీల్దార్ గా అనురాధ

కొండమల్లేపల్లి మార్చి 19 జనం సాక్షి :

కొండమల్లేపల్లి నూతన తహసిల్దార్ గా అనురాధ మంగళవారం బాధ్యతలు చేపట్టారు ఇక్కడ ఇంతకుముందు తహసీల్దార్ గా పనిచేసిన గంగాపురం దివ్యా రెడ్డి బదిలీపై హైదరాబాద్ కు వెళ్లారు అనంతరం నూతనంగా తహసీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన అనురాధ మాట్లాడుతూ కొండమల్లేపల్లి మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానన్నారు అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తానని నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా వ్యవహరిస్తే వారిపై కఠినంగా వ్యవహరించడం జరుగుతుందన్నారు తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది సైతం విధి నిర్వహణలో బాధ్యతగా



పనిచేయాలని ఆమె సూచించారు అంతకుముందు తహసిల్దార్ గా పనిచేసిన గంగాపురం దివ్య రెడ్డికి నూతన తహసిల్దార్ అనురాధ,పీఏ పల్లి తహసిల్దార్ శ్రీనివాస్ రావుతో పాటు కార్యాలయ సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు నూతన తహసీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన అనురాధ కు ఆర్ఐ శ్యాంసుందర్ రెడ్డి సిబ్బందితో కలిసి పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు వారితోపాటు ఈ కార్యక్రమంలో సర్వేయర్ స్వప్న,ఎంపీఎస్ఓ శంకర్,జూనియర్ సహాయకులు శ్రీనివాస్ యాదవ్, సంగీత, కవిత, లక్ష్మి, రికార్డ్ అసిస్టెంట్ నరసింహ, శంకర్,ధరణి ఆపరేటర్ మహేష్, నరేందర్,అటెండర్ వీరయ్య,విఆర్ఏల వారసులు రామకృష్ణ,నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కామ్రేడ్ మల్లు స్వరాజ్యం రెండో వర్ధంతి




నేరేడుచర్ల (జనంసాక్షి):

కామ్రేడ్ మల్లు స్వరాజ్యం రెండో వర్ధంతిని నేరేడుచర్ల పట్టణ కేంద్రంలోని సిపిఎం కార్యాలయం అరబండి భవన్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఆమె చిత్రపటానికి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నతనంలోనే కమ్యూనిస్టు భావాలు అలవరచుకొని, సొంత గ్రామంలోని పెత్తందారులకు వ్యతిరేకంగా పోరాడి కూలి రేట్లు పెంపుతో మొదలైన ఆమె విప్లవ జీవితం 8 దశాబ్దాలుగా, కొనసాగిందన్నారు.నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో పాల్గొని దొరల దుర్మార్గాలకు, నైజాం రజాకార్ల ఆగడాలను ఎదుర్కొని, విప్లవోద్యమంలో తనదైన ముద్ర వేసుకున్న అలుపెరగని పోరాట యోధురాలుగా పేరొందినన్నారు. ఎర్రజెండానే శ్వాసగా, పోరాటమే ఆయుదంగా 1946 -48 వరకు జరిగిన వీరోచిత రైతాంగ పోరాటంలో ఆమె కీలకపాత్ర పోషించారన్నారు. అనంతర కాలంలో 1978,1983లో రెండు పర్యాయాలు తుంగతుర్తి ఎమ్మెల్యేగా గెలుపొందారు. సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకురాలిగా మహిళలను చైతన్య పరుస్తూ,ఆమె తుది శ్వాస విడిచే వరకు సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యురాలుగా కొనసాగిందన్నారు. ఆమె ఆశయ సాధన కోసం ఎర్రజెండా బాటలో ప్రతి ఒక్కరూ నడవాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొదమగుండ్ల నగేష్,కందగట్ల అనంత ప్రకాష్, సిరికొండ శ్రీను, నీలా రామ్మూర్తి,కుంకు తిరుపతయ్య,పాతూరి శ్రీనివాసరావు,తాడోజు శ్రీను,అమరారపు భరత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆమె దేశానికే కాదు ప్రపంచానికి ఆదర్శమూర్తి

### మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి

### నిరుపేదలకు ఉచితంగా మోకాళ్ల చిప్ప మార్పిడి శస్త్ర చికిత్సలు



నల్గొండటౌన్, మార్చి 19(జనంసాక్షి):

నైజాములకు ఎదురొడ్డి భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడి దేశానికే కాదు ప్రపంచానికే మహిళా పోరాటపటమను చాటి చెప్పిన ఆదర్శమూర్తి సిపిఎం కేంద్ర కమిటీ సభ్యురాలు, మాజీ తుంగతుర్తి ఎమ్మెల్యే మల్లు స్వరాజ్యమని నల్లగొండ మున్సిపల్ చైర్మన్ బుర్ర శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం దేవరకొండ రోడ్డులోని సత్యవతి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి, ఎం వి ఎన్ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో మల్లు స్వరాజ్యం రెండో వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ఆమె చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళు లర్పించి అనంతరం మాట్లాడారు. మోకాళ్ళ చిప్ప మార్పిడి ఆపరేషన్ చేసిన డాక్టర్ మల్లు అరుణ్ కుమార్ రెడ్డి గారితో పాటు డాక్టర్ రామ్ మోహన్ బృందాన్ని అభినందించారు. ఈ రెండు సంవత్సరాల కాలంలో నలుగురికి ఉచితంగా మోకాళ్ల చిప్ప మార్పిడి ఆపరేషన్ చేయడం ఎంతో అభినందనీయమన్నారు. ఎంతో ఖరీదైన వైద్యాన్ని కార్పొరేట్ స్థాయిలో నల్లగొండలో ఈ ఆపరేషన్లు చేయడం గర్వకారణం అన్నారు. ఉన్నతమైన కుటుంబంలో పుట్టి పేద ప్రజల అభ్యున్నతి కోసం అహర్నిశలు పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ఆమె జీవితమంతా పేద ప్రజల కోసమే కృషి చేసిందని అన్నారు. ఎంవిఎన్ విజ్ఞాన కేంద్రం చేస్తున్న సేవలను అన్ని వర్గాల ప్రజలు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.మోకాళ్ళ చిప్ప ఆపరేషన్ అనంతరం డాక్టర్ మల్లు అరుణ్ కుమార్ రెడ్డి, ఎం వి ఎన్ విజ్ఞాన కేంద్రం కన్వీనర్ అక్కినపల్లి మీనయ్య మాట్లాడుతూలి మహిళలు ఇంటికే పరిమితమైన కాలంలో తుపాకి చేత పట్టి, గుర్రం స్వారీ చేసి ఎన్నో ఆటుపోటులను ఎదుర్కొని తెలంగాణ సాయిధరైతంగా పోరాటాన్ని ముందుకు నడిపిన వీర వనిత అని కొనియాడారు. ఆమె చేసిన ఉద్యమం దేశ స్వతంత్రం అనంతరం కూడా ఎన్నో మహిళా ఉద్యమాలకు స్ఫూర్తిదాయకంగా నిలిచిందన్నారు. తన జీవితం చరమాంకం వరకు పేద ప్రజల కోసమే పాటు పడ్డారని అన్నారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచినా సమ సమాజ స్థాపన కోసం, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసమే కృషి చేశారని పేర్కొన్నారు.సత్యవతి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ రామ్ మనోహర్ మాట్లాడుతూ ఎం వి ఎన్ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ప్రతి ఏడాది ఇద్దరు నిరుపేదలకు మోకాలు చిప్ప మార్పిడి శస్త్ర చికిత్సలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.అందులో భాగంగానే ఈ ఏడాది మల్లు స్వరాజ్యం రెండో వర్ధంతి సందర్భంగా చౌటుప్పల్ మండలం చిన్న కొండూరు గ్రామానికి చెందిన బొక్క వినోద విజయవంతంగా శస్త్ర చికిత్సలు చేసినట్టు తెలిపారు. ఖరీదైన ఆపరేషన్లను ఉచితంగా చేసి సమాజంలో వైద్యుల పట్ల నమ్మకం, గౌరవం పెంచడమే తమ ఉద్దేశం అన్నారు. పేద ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. మునుముందు మరెన్నో సేవ కార్యక్రమాలను చేయనున్నట్టు తెలిపారు. మేము చేస్తున్న సేవలను ప్రజలు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎం వి ఎన్ విజ్ఞాన కేంద్రం కార్య నిర్వాహక కార్యదర్శి పి నర్సిరెడ్డి, సత్యవతి హాస్పిటల్ యజమాన్యం సూరపల్లి సత్యనారాయణ, డాక్టర్ రాం మనోహర్, డాక్టర్ చైతన్య, కంప్యూటర్ ఫ్యాకల్టీ శంకర్, అక్కినపల్లి శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.





## పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే పాయం

బూర్గంపహాడ్ మార్చి 19 (జనంసాక్షి)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం మొరంపల్లి బంజర గ్రామానికి చెందిన పేరం వెంకటేశ్వర రెడ్డి అల్లుడు బొగ్గుల వెంకటకృష్ణ రెడ్డి కొద్దిరోజుల క్రితం మరణించిన విషయం పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు తెలుసుకుని మంగళవారం వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

**- రాంబాబు కుటుంబానికి పరామర్శ...**

స్థానిక మండలం మొరంపల్లి బంజర గ్రామానికి చెందిన బిల్లా రాంబాబు కొద్దిరోజుల క్రితం మరణించిన విషయం పినపాక నియోజకవర్గ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు తెలుసుకుని మంగళవారం వారి నివాసానికి వెళ్లి మృతుని చిత్రపటానికి పూలువేసి నివాళు లు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో...
మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణకే ప్రజల్లో ఎన్నికల పట్ల అత్మవిశ్వాసం కలిగేలా ఫ్లాగ్ మార్చ్

### శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా పటిష్ట చర్యలు

### ప్రజలు ఓటు హక్కును వినియోగించుకునేలా నమ్మకం భరోసా భద్రత కల్పించడమే ధ్యేయం

నల్లగొండ బ్యూరో, మార్చి 20,( జనం సాక్షి )

ఎస్పీ చందన దీప్తి ఆదేశాల మేరకు రాబోయే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా జిల్లాలోనీ పలు మండలాలలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించామని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా, ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకునెలా వారిలో నమ్మకం, భరోసా, భద్రత కలిగేలా జిల్లా పోలీసులు, ఐటీబీపీ కేంద్ర సాయుధ బలగాలు ఫ్లాగ్ మార్చ్ కవాతు నిర్వహించడం జరిగిందనీ జిల్లా అడిషనల్ ఎస్పీ రాములు నాయక్ తెలిపారు. జిల్లా కేంద్రంలో పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలు ఫ్లాగ్ మార్చ్ కవాతును స్థానిక వన్ టౌన్ పరిధిలో గల పలు ప్రాంతాలలో లైన్ వాడి, ఓల్డ్ సిటీ, చౌరస్తా,పివిఎన్ టాకీస్,అక్కాచెల్మ, పూల్ సెంటర్, యాదవ సంగమ్, క్లాక్ టవర్ ప్రకాషమ్ బజార్ వరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించామన్నారు. ముఖ్యంగా తమషాత్మక ప్రాంతాలలో,గ్రామాల పై ప్రత్యేక దృష్టి సారించి జిల్లాలోని అన్ని మండలాలలో కూడా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు.పార్లమెంట్ ఎన్నికలలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా పారదర్శకంగా ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేందుకు జిల్లా పోలీసు సిబ్బందితో పాటు కేంద్ర సాయుధ బలగాలతో కలిసి విధులు నిర్వర్తిస్తాయని తెలిపారు. బందోబస్తు మాత్రమే కాకుండా డబ్బు, మద్యం, ఇతర విలువైన వస్తువులు అక్రమ రవాణా అరికట్టేందుకు చెక్ పోస్టుల్లో పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో నల్గొండ డీఎస్పీ శివరాం రెడ్డి, ఎస్బి డి ఎస్ పి రమేష్, సీఐలు సత్యనారాయణ, డానియల్, కరుణాకర్, ఎస్.ఐ లు శంకర్, నాగరాజు, సిబ్బంది, కేంద్ర సాయుధ బలగాలు, స్థానిక పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే మట్టా రాగమయి







కల్లూరు, మార్చి 19(జనం సాక్షి)
కల్లూరు మండల పరిధిలోని చంద్రు పట్ల గ్రామం, కల్లూరు, గోపాల కుంట ఏరియాకు చెందిన పలు బాధిత కుటంబాలను సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమై కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి మంగళవారం పరామర్శించారు. చంద్రుపట్ల గ్రామానికి చెందిన కోటమర్తి అప్పారావు కుమారుడు కోటమర్తి కాళీ బాబు కల్లూరుఎన్ఎస్పి వద్ద సోమవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు.పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులు అంత్యక్రియల నిమిత్తం భౌతికాయాన్ని మంగళవారం స్వగ్రామం చంద్రుపట్ల తరలించారు. దీంతో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగన్న బోయిన పుల్లారావు, ఎంపీటీసీ సభ్యులు కుక్క నాగమ్మ యాలాద్రి, పలువురు కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ద్వారా సమాచారం తెలుసుకున్న సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రాగమై చంద్రుపట్ల గ్రామం చేరుకొని కోటమర్తి కాళీ బాబు భౌతికాయాన్నిసందర్శించి పూలమాలతో నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సంతాప సానుభూతి తెలియజేశారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు.కల్లూరు పట్టణంలోని చంద్రుపట్ల క్రాస్ రోడ్ సమీపాన నివాసం ఉంటున్న నీలం రమేష్ రమ్య దంపతుల కుమారుడు సంతోష్ నాయుడు హైదరాబాదులో బీటెక్ సెకండియర్ చదువుతున్నాడు. కల్లూరు లో తమ స్వగృహంలో జరిగే ఫంక్షన్కు హాజరయ్యేందుకు హైదరాబాదు నుంచి వస్తుండగా రైల్వే స్టేషన్ లో ఆకస్మాత్తుగా గుండెపోటు కు గురై సోమవారం అకాలమృతి చెందాడు. భౌతికయాన్ని స్వగ్రామం కల్లూరు తరలించి అంత్యక్రియలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో కల్లూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆళ్లకుంట నరసింహారావు ద్వారా సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే మట్టరాగమై స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మంగళవారం నీలం రమేష్ గృహానికి చేరుకొని సంతోష్ నాయుడు చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. నీలం సంతోష్ నాయుడు అకాల మృతి పట్ల చింతిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాప సానుభూతి తెలియజేశారు. కుమారుని మరణంతో శోకసముద్రంలో మునిగిపోయి కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న నీలం రమేష్ రమ్య దంపతులను, కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి అక్కున చేర్చుకొని ఓదార్చారు. అదేవిధంగా గోపాలకుంట ప్రాంతానికి చెందిన ముంజల నాగరాజు ఇటీవల ఆకస్మాత్తుగా తీవ్ర అనారోగ్యానికి గురై హైదరాబాదులో వైద్య చికిత్సలు చేయించుకున్నాడు. వైద్య చికిత్సలు అనంతరం స్వగ్రాము గోపాలకుంటలో విశ్రాంతి తీసుకుంటున్నారు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే మట్టరాగమై గోపాలకుంట చేరుకొని నాగరాజును పరామర్శించి ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా కల్లూరు పంచాయతీ శివారు శ్రీరాంపురం కాలనీకి చెందిన మారబోయిన గోపి కిడ్నీ సంబంధిత వ్యాధితో ఇటీవలఆకస్మికంగా మృతి చెందారు. సమాచారం మేరకు ఎమ్మెల్యే మట్టారాగమై శ్రీరాంపురం చేరుకొని మారబోయిన గోపి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.. ఆయా గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మట్టా రాగమైతోపాటు కాంగ్రెస్ నాయకులు,ఏనుగు సత్యంబాబు , ఆళ్లకుంట నరసింహారావు, భాగం ప్రభాకర్, పసుమర్తి చందర్రావు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగన్న బోయిన పుల్లారావు, కుక్క యాలాద్రి, చిమిరాల సురేష్,బొల్లం ఉపేందర్, బొల్లం అరుణ, ముంజల లక్ష్మి,, రావుల సామ్రాజ్యం, ముంజల వెంకటరమణ, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరికి గుర్తింపు లభిస్తుంది గొడిశాల రామనాథం

పినపాక, మార్చి 19(జనం సాక్షి):
కాంగ్రెస్ పార్టీలో నిజాయితీగా పిసిసి ఆదేశాల ప్రకారం పనిచేసే ప్రతి నాయకుడికి, కార్యకర్తకి సరైన సందర్భంలో గుర్తింపు తప్పక లభిస్తుందని కాంగ్రెస్ పార్టీ పినపాక మండల అధ్యక్షుడు గొడిశాల రామనాథం అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండు రోజుల క్రితం 37 కార్పొరేషన్లకు చైర్మన్ లను నియమిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకోవడం దీనిలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యేగా గతంలో పనిచేసి ప్రజల మన్ననలను పొందిన మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్యకు అటవీ అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ గా నియమించడాన్ని హర్షిస్తూ హైదరాబాదులోని తమ నివాసంలో పినపాక మండల అధ్యక్షుడు గొడిశాల రామనాథం పోదెం వీరయ్య ను కలిసి శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రామనాథం మాట్లాడుతూ పార్టీ ఆదేశాలను సిరసావహిస్తూ ఏ స్థానంలో పోటీ చేయమని ఆదేశించిన మరుక్షణమే గెలుపు కోసం అంకితభావంతో పనిచేసి విజయాన్ని పొందిన మంచి వ్యక్తిగా అభివృద్ధి లక్ష్యంగా తన ఎమ్మెల్యే పదవీకాలంలో ఎటువంటి అవినీతి ఆరోపణలకు అవకాశం ఇవ్వకుండా నిజాయితీతో కష్టపడి పని చేసిన మంచి వ్యక్తి అని అటువంటి నాయకుని గుర్తించి తగిన అవకాశం ఇవ్వడం భద్రాచలం పినపాక ములుగు నియోజకవర్గ ప్రజలందరినీ ఆనందపరిచిందని అటవీ అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ గా తమ బాధ్యతలను కర్తవ్యాలను చిత్తశుద్ధితో నెరవేర్చి ఆ పదవికి వన్నె తెచ్చే విధంగా వారి పనితనం ఉంటుందని ఆశిస్తూ ఈరోజు వారిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# మీకు అండగా ఏఐటీయూసీ ,సిపిఐ పోరాడుతోంది - బి. అయోధ్య

- లారీ ఓనర్స్ ఐక్యంగా ఉంటూ ముందుకు సాగాలి..
- ఫైనాన్స్, వడ్డీలు చెల్లించలేక ఇబ్బంది పడుతున్న లారీ ఓనర్స్.
- అధికారులతో మాట్లాడి లోడింగ్ పెంచే విధంగా కృషి చేస్తా...





మణుగూరు, మార్చి 19 (జనంసాక్షి)
లారీ ఓనర్స్ ఐక్యంగా ఉంటూ ముందుకు సాగాలని మీకు అండగా ఏఐటీయూసీ ,సిపిఐ పోరాటం కొనసాగిస్తుందని, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య అన్నారు.సోమవారం మణుగూరు లారీ ఓనర్స్ కార్యాలయంలో లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రామారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో బి అయోధ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ....సింగరేణి అధికారులతో మాట్లాడి లారీలకు లోడింగ్ పెంచుతామని దీనికోసం సమిష్టి కృషి అవసరమని అన్నారు.

లారీ ఓనర్ లు కలిసిమెలిసి ఐక్యంగా ముందుకు సాగాలని, రాజకీయాలు పక్కన పెట్టి ఏకతాటిపైకి లారీ ఓనర్స్ రావాలని, మీకు అండగా ఏఐటీయూసీ, సిపిఐ నిలుస్తుందని వారు అన్నారు. లారీ ఆఫీస్ అసోసియేషన్ ఇక్కడ ఉందంటే దానికి కారణం సిపిఐ పార్టీ అని, అది ఎవరు మర్చిపోకూడదని, ఒకప్పుడు బొగ్గు ముఠా,గుమ్మస్తా సంఘం, లారీ ఓనర్స్, కోల్ ట్రాన్స్పోర్ట్ అందరూ ఐకమత్యంగా ఏఐటియుసి సిపిఐ నాయకత్వంలోనే ఉండేవారని గుర్తు చేశారు. కొందరు నాయకుల స్వార్థ ప్రయోజనాల కోసం యూనియన్ ని చీల్చి ఇబ్బందులు గురి చేశారని వారన్నారు. ఏది ఏమైనా కార్మికులు కర్షకులు, పేదవారు, బడుగుల కోసం, వారి పక్షానే సిపిఐ ఎర్ర జెండా పోరాటం కొనసాగిస్తుందని, ఎన్నో ఇబ్బందులు పడుతూ.. కష్టనష్టాలతో లారీలను కొనుక్కొని, ఫైనాన్సులను, వడ్డీలు కట్టుకుంటూ.. నడుపుకుంటున్న లారీ ఓనర్లు ,లోడింగ్ లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.మీ సమస్యలను సింగరేణి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి లోడింగ్ పెంచే విధంగా కృషి చేస్తామని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ,సిపిఐ పిన పాక నియోజకవర్గం కార్యదర్శి సరెడ్డి, పుల్లారెడ్డి, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ లక్ష్మీనారాయణ ,ఏఐటీయూసీ మణుగూరు మండల కార్యదర్శి జి వెంకటేశ్వర్లు ,ఉపాధ్యక్షులు ఆదర్ల సురేందర్, మిడిదొడ్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొనగా ,పెద్ద ఎత్తున లారీ ఓనర్ లు పాల్గొన్నారు.

## కామ్రేడ్ మల్లు స్వరాజ్యం ఆశయాలను కొనసాగిద్దాం..

చంద్రుగొండ మార్చి 19(జనంసాక్షి ):
కామ్రేడ్ మల్లు స్వరాజ్యం ఆశయాలను ముందుకు తీసుకుపోవడమే కమ్యూనిస్టుల కర్తవ్యమని, ఆమె ఆశయాలను కొనసాగిద్దామని సిపిఎం మండల కమిటీ సభ్యులు రామడుగు వెంకటాచారి పిలుపునిచ్చారు. మంగళవారం మల్లు స్వరాజ్యం రెండవ వర్ధంతి ని పార్టీ కార్యాలయం లో నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సిపిఎం మండల సీనియర్ నాయకులు పెద్దిన్ని వేణు, జక్కంపూడి శ్రీనివాసరావు, రాయి రాజా, అబ్దుల్ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రాండ్ మాస్టర్ చోవాకోక్ సుయ్ మహా సమాధి రోజు సందర్భంగా బదిర పాఠశాలలో నూతన వస్త్రాలు అన్నదానం పండ్ల పంపిణీ



కొండమల్లేపల్లి మార్చి 19 జనం సాక్షి : ఫిలిప్పీన్స్ దేశానికి చెందిన ప్రాణిక్ హీలర్ గ్రాండ్ మాస్టర్ చోవా కోక్ సుయ్ మహా సమాధి రోజు సందర్భంగా మంగళవారం కొండమల్లేపల్లిలోని బదిరిల పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు నూతన వస్త్రాలు పండ్లు అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రాణిక్ హీలర్ సాధకులు తమ గురువు గ్రాండ్ మాస్టర్ చోవాకోక్ సుయ్ 116 దేశాలలో ప్రాణిక్ హీలింగ్ నేర్పించాడని అన్నారు ప్రాణిక్ హీలింగ్ తో మందులతో సంబంధం లేకుండా రోగాలను నయం చేయవచ్చని సూచించారు ఈ కార్యక్రమంలో దాతలు వింజమూరి సత్యనారాయణ,వింజమూరు చంద్రమౌళి, సాధకులు సీహెచ్ శ్రీహరి గోపాలచారి, ఏరుకొండ రాము, నాగార్జున రెడ్డి, నేలంటి వెంకటేశ్వర్లు, జగన్, బచ్చు వెంకటేశ్వర్లు,ఆంజనేయులు, సుధాకర్,మహేశ్వర్ రెడ్డి,వెంకటేశ్వర్లు,పాఠశాల నిర్వాహకులు భాస్కర్,చంద్రయ్య, సైదా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతమైన ఈయు మహాసభలు

## 21 తీర్మానాలను ఆమోదించిన మహాసభ

ఖమ్మం టౌన్,మార్చి19(జనంసాక్షి)
ఆర్టిసి ఎంప్లాయీస్ యూనియన్ మహాసభలు ఈనెల 16, 17 తేదీలలో ఖమ్మంలో అత్యంత విజయవంతంగా జరిగాయని ఆహ్వాన సంఘ కోశాధికారి, రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి పాటి అప్పారావు, ఖమ్మం రీజియన్ కార్యదర్శి పి. రమేష్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని 97 డిపోలు ఉండగా 95 డిపోల నుంచి రాష్ట్ర మహాసభకు ప్రాతినిథ్యం లభించిందని వారు తెలిపారు. మంగళవారం జరిగిన ఆహ్వాన సంఘ సమావేశం మహాసభల నిర్వహణకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపింది. ఈ సందర్భంగా అప్పారావు, రమేష్ లు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో ఆర్టిసి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై జరిగిన చర్చలో 80 మంది పాల్గొన్నారని చర్చల అనంతరం పలు తీర్మానాలు చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా ఆర్టిసిని ప్రభుత్వంలో విలీనం చేస్తూ అపాయింట్మెంట్ డేట్ ప్రకటించాలని తీర్మానించడం జరిగిందన్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా ఉచిత ప్రయాణికుల సంఖ్య పెరగడంతో అందుకు అనుగుణంగా సిబ్బందిని, బస్సుల సంఖ్యను పెంచాలని, అన్ని విభాగాలకు సంబంధించి రిక్రూట్ మెంట్ చేయాలని సమావేశంలో తీర్మానించినట్లు తెలిపారు. కొత్త బస్సులతో పాటు సిబ్బంది నియమాకం త్వరితగతిన జరపాలని లేకుంటే పెరిగిన ప్రయాణికుల సంఖ్య కారణంగా ఆర్టీసి కండక్టర్లు, డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మానసిక, శారీరక ఇబ్బందులతో అనారోగ్యం పాలవుతున్నారని ప్రభుత్వం సత్వరం దీనిపై చర్యలు తీసుకోవాలని తీర్మానించినట్లు అప్పారావు, రమేష్ లు తెలిపారు. ఫిట్మెంట్ విషయంలో, హెచ్ఎస్ఏ విషయంలో పునః పరిశీలన చేయాలని కోరుతూ ప్రభుత్వానికి ఎంప్లాయీస్ యూనియన్ పక్షాన వినతి పత్రం సమర్పించడం జరుగుతుందని స్పందించని పక్షంలో ఆందోళన తప్పదన్నారు. అన్నింటికి మించి



ఆర్టిసి కార్మికులు భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగులుగా మారిన అసోసియేషన్ల ద్వారా సమస్యల పరిష్కారానికి అవకాశం కల్పించాలని మహాసభ తీర్మానించినట్లు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఆర్టిసి కార్మికుల హెచ్ఆర్ఏ విషయంలో తప్పుదారి పట్టిస్తుందని అప్పారావు, రమేష్ లు ఆరోపించారు. జీవో నెం.53 ప్రకారం హెచ్ఎస్ఏను సవరించినట్లు ప్రభుత్వం చెబుతుందని కానీ 53 జీవో ప్రతిపాదన నాడు ఫిట్మెంట్ వ్యవహారం చర్చకు రాలేదన్నారు. 2017 వేతన సవరణ జరిగినప్పుడు హెచ్ఎస్ఏ విషయంలో పెరిగిన వేతనాల ప్రకారం నిర్ణయం తీసుకోకుండా ప్రభుత్వం, యాజమాన్యం కలిసి కార్మికులనుతప్పుదారి పట్టిస్తున్నాయని వారు తెలిపారు. దీనిపై ప్రభుత్వం పునరాలోచన చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఖమ్మం డిపో కార్యదర్శి బుచ్చిబాబు, పలువురు ఆహ్వాన సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణ ప్రజల్లో ఎన్నికల పట్ల ఆత్మవిశ్వాసం కలిగేలా ఫ్లాగ్ మార్చ్

నల్గొండటౌన్, మార్చి 19(జనంసాక్షి)
జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రాబోయే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా జిల్లాలో పలు మండలాలలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించామని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా, ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకునేలా వారిలో నమ్మకం, భరోసా, భద్రత కలిగేలా జిల్లా పోలీసులు, ఐటీబీపీ కేంద్ర సాయుధ బలగాలు ఫ్లాగ్ మార్చ్ కవాతు నిర్వహించడం జరిగింది అని జిల్లా అడిషనల్ ఎస్పీ రాములు నాయక్ తెలిపారు.



పట్టణ కేంద్రంలో జిల్లా పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలు ఫ్లాగ్ మార్చ్ కవాతును స్థానిక వన్ టౌన్ పరిధిలో గల పలు ప్రాంతాలలో లైన్ వాడి, ఓల్డ్ సిటీ, చౌరస్తా,పీవీఎన్ టాకీస్, మన్యం చెల్క సెంటర్, యాదవ సంఘం, క్లాక్ టవర్ ప్రకాషమ్ బజార్ వరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించామని, ముఖ్యంగా సమస్యాత్మక ఏరియాలలో మరియు గ్రామాల పై ప్రత్యేక దృష్టి సారించి జిల్లాలోని అన్ని మండలాలలో కూడా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందని, పార్లమెంట్ ఎన్నికలలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా పారదర్శకంగా ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేందుకు జిల్లా పోలీసు సిబ్బందితో పాటు కేంద్ర సాయుధ బలగాలు కలిసి విధులు నిర్వర్తిస్తాయని తెలిపారు. బందోబస్తు మాత్రమే కాకుండా డబ్బు, మద్యం, ఇతర విలువైన వస్తువులు అక్రమ రవాణా అరికట్టేందుకు చెక్ పోస్టుల్లో పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో నల్గొండ డీఎస్పీ శివరాం రెడ్డి,ఎస్ బి డీఎస్పీ రమేష్, సీఐలు సత్యనారాయణ, డానియల్, కరుణాకర్, ఎస్.ఐ లు శంకర్, నాగరాజు, సిబ్బంది, కేంద్ర సాయుధ బలగాలు, స్థానిక పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కూరెళ్ల గ్రామ దేవాలయల నూతన కమిటీ ఎన్నిక

ఆత్మకూర్(ఎం)
మార్చి19 (జనంసాక్షి)
కూరెళ్ల గ్రామంలో గ్రామ పెద్దల సమక్షంలో దేవాలయల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.గౌరవ అధ్యక్షులు మోతె సోమిరెడ్డి అధ్యక్షులుగా గుండా బాలాజీ



ఉపాధ్యక్షులుగా మోతె యాదిరెడ్డి కార్యదర్శి సిద్ధి విజయ్ కుమార్ కమిటీ సభ్యులుగా భాషబోయిన ఎల్లయ్య భాషబోయిన ఐలయ్య సుధగాని శ్రీహరి ఎరకాల స్వామి దొంతర బోయిన వెంకటయ్య బోయిని పెద్దులు మారుపాక ముత్తయ్య మారుపాక మల్లేష్ కూరెళ్ళ రమేష్ గడ్డం అశోక్ మరిపెల్లి రాములు నెమ్మని బిక్షం గుండ భద్రయ్య కందుల సంతోష్ కుమార్ బెజ్జంకి బిక్షం జంజీరాల సోమయ్య బండ ఐలయ్య వేముల బిక్షం కడెం ఆనంద్ సలహాదారులు భాష బోయిన పాపయ్య భాషబోయిన ఉప్పలయ్య భాషబోయిన రాములు బచ్చు రాధాకృష్ణలను ఎన్నుకున్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు



ఆత్మకూర్(ఎం) మార్చి 19 (జనంసాక్షి)
కాంగ్రెస్ పార్టీలో చేరిన దుప్పల్లి బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆత్మకూరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దుప్పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు ఎర్ర రవి మరియు పందుల స్వామి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి దుప్పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీసు వెంకటయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్బంగా పార్టీ లో చేరిన వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి మండల బీసీ సెల్ అధ్యక్షులు కట్టెకోల హన్మంతు గౌడ్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోతగాని మల్లేశం మాజీ వార్డు సభ్యులు ఎర్ర నర్సయ్య పల్సమ్ స్వామి మేడి ముత్తయ్య సండ్ల శ్రీను నరసింహా నర్సయ్య యాస నర్సి రెడ్డి పాపయ్య ఎర్ర నర్సింహా మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## గంజాయి బ్యాచ్ రిమాండ్

ఖమ్మంటౌన్,మార్చి19(జనంసాక్షి):
ఖమ్మం టూ టౌన్ పోలీస్ వారు ఖమ్మం రాపర్తి నగర్ ఏరియా లో రైల్వే అండర్ బ్రిడ్జి క్రింద నలుగురు వ్యక్తులు గంజాయి పొట్లాలతో ఉండగా వారిని పట్టుకున్నారు. వారి పేర్లు: 1.శ్రీలం రవి %ం/శీ% పోచయ్య, వయస్సు23 %ఎతీం%, ఎరుకుల, కూలీ %తీ/శీ% దానవాయిగూడెం, ఖమ్మం, 2.పెంట్రా వరుణ్ %ం/శీ% రాజేష్ వయస్సు 19 సం.లు, మందుల, కూలీ ,%=/శీ% దానవాయిగూడెం, ఖమ్మం, 3.ఇగావే శ్రావణ్ %ం/శీ% వెంకటేష్, వయస్సు:23 సం.లు, కులం:గోండ్ల, వెడ్డింగ్ ఈవెంట్, %=/శీ% బుర్హాన్ పురం, ఖమ్మం, 4.దోతుల సాయి రాఘవేంద్ర %ం/శీ% గురుమూర్తి, వయస్సు 23 సం.లు, కులం:%ాజ% మాల, స్టూడెంట్, %=/శీ% మేకలబండ పార్క్ 2, ఖమ్మం. వీరంతా గత కొంత కాలం నుండి గంజాయి త్రాగడానికి మరియు ఇతరులకు అమ్మడానికి అలవాటుపడి, అందులో భాగంగా శ్రీలం రవి, పెంట్రా వరుణ్ ఇద్దరు కలిసి వారం రోజుల క్రితం భద్రాచలం అవతల సీలేరు కు వెళ్లి గుర్తు తెలియని వ్యక్తుల వద్ద నుండి సుమారు అర కేజి గంజాయి తీసుకువచ్చి, వారివద్ద మిగిలిన గంజాయిని, పొట్లాలుగా కట్టి అట్టి గంజాయి పొట్లాలను అమ్మడానికి ప్రయత్నించుచుండగా నలుగురును పట్టుకొని, నలుగురి వద్ద నుండి సుమారు 10వేలు విలువ గల (400) గ్రాముల ఎండు గంజాయి (4) సెల్ ఫోన్స్ లను స్వాధీనపరచుకొని వారిపై కేసు నమోదు చేసి రిమాండు కు తరలించనైనది.

## సూర్యం పార్థివ దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే పాయం.

బూర్గంపహాడ్ మార్చి 19 (జనంసాక్షి)
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం అంజనాపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ తేజావత్ సూర్యం పార్థివ దేహానికి పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు వెంకటేశ్వర్లు నివాళులర్పించి సంతాపం తెలియజేశారు. సూర్యం మరణించిన విషయం తెలుసుకొని మంగళవారం వారి నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మొరంపల్లిబంజర మాజీ ఉప సర్పంచ్ కైపు లక్ష్మీనారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



### ఆన్లైన్ లో ఆటలు.. ఛిద్రమవుతున్న జీవితాలు

# పల్లెలనూ తాకిన ఆన్లైన్ మహమ్మారి



**ఖమ్మంజిల్లా బ్యూరో/ భవాని సింగ్ (జనంసాక్షి)**

జూదం ఆట మహా భారత సంగ్రామానికి కారణమైన విషయం తెలిసిందే. ధర్మరాజును వ్యూహాత్మకంగా దెబ్బతీసి అడవులపాలు చేసిన ఉదంతాన్ని మహా భారత గాథలో మనం చదువుకున్నాం. అయితే ఇక్కడ మన వాళ్ళు ఆడే నయా జూదం ఆటలో ఓడిన వారు అడవులపాలు కాదు.. ఏకంగా తమ జీవితాలనే ఛిద్రం చేసుకుంటున్న సందర్భాలు కనిపిస్తున్నాయి. ఇది ఎదురుపడి ఆడే ఆట కానేకాదు. ప్రత్యక్షంగా సొమ్ములు పెట్టే పనీ లేదు. కానీ బ్యాంకు ఖాతా మాత్రం ఖాళీ అవుతోంది. ఈ ఆట దెబ్బకు సర్వస్వం కోల్పోయిన ధర్మరాజులూ లేకపోలేదు. "కాయ్ రాజా కాయ్" అంటూ ఒకప్పుడు తిరునాళ్లల్లో కనిపించిన పందేలు ఇప్పుడు ఆన్లైన్ వేదికగా జడలు విప్పాయి. మొబైల్ యాప్ లలో జూదం ఆడి తమ అదృష్టాన్ని పరీక్షించుకోవాలనుకునే వారు క్షణాల్లో పెద్ద మొత్తంలో నష్టపోయి దివాళా తీస్తున్నారు. అంతటితో ఆగకుండా ఆటో, నేనో తేల్చుకోవాలని పంతంపడుతున్న కొందరు అప్పులు చేసి మరీ ఆటలో గుమ్మరిస్తున్నారు. చివరికి మళ్లీ డబ్బులు పోగొట్టుకుని చేసిన అప్పులు తీర్చలేక ఉన్న ఆస్తులు అమ్మేందుకు సైతం తెగిస్తున్నారు. ఆస్తులే లేని వారు మరో మార్గం దొరక్క ఇక చావే శరణ్యమని భావించి బలవన్మరణానికి పాల్పడుతున్నారు. ఇంకొందరు మానసిక ఆందోళనలో పడి కుటుంబాలను ఛిద్రం చేసుకుంటున్నారు. ఉదాహరణకు సిద్దిపేట జిల్లాకు చెందిన ఓ గన్ మెన్ ఆన్లైన్ బెట్టింగ్ కోసం చేసిన అప్పులు తీర్చేదారిలేక, భార్యా పిల్లలను అంతమొందించి తానూ ఆత్మహత్యకు పాల్పడిన ఘటన రాష్ట్రంలో సంచలనం రేపింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనూ పలువురు యువత, ఉద్యోగులు ఆన్లైన్ బెట్టింగ్ (గ్యాంబ్లింగ్)లకు అలవాటు పడి ఇల్లు గుల్ల చేసుకుంటున్నారు. ఇదే కారణంతో కొద్ది నెలల కిందట సత్తుపల్లి నియోజకవర్గంలో ఓ పచ్చని సంసారం ఆగమైంది. ఆన్లైన్ లో బెట్టింగ్ పెట్టి సులువుగా డబ్బు సంపాదించాలనుకుంటున్న కొందరు యువకులు భవిష్యత్తును చేజేతులా నాశనం చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో జూదం ఏదైనా ఆ ఊబి లోంచి బయటపడటమే ఉత్తమమని పోలీసులు, మానసిక నిపుణులు సూచిస్తున్నారు. సత్తుపల్లికి చెందిన ఓ వ్యక్తి అమెరికాలో ఉద్యోగం చేసి బాగా సంపాదించాడు. భార్యా పిల్లలతో సుఖ సంతోషాలతో జీవనం సాగించాడు. ఈ క్రమంలో సులభమైన పద్ధతిలో మరింత డబ్బు సంపాదించాలనే అత్యాశ అతని మెదడును తొలిచింది. ఇందుకు ఆన్లైన్ బెట్టింగ్ మాత్రమే సరైన వేదిక అనుకుని బెట్టింగు మాయలో పడ్డాడు. చివరకు తీవ్రంగా నష్టాలపాలయ్యాడు. ఆర్థికంగా నష్టపోయిన తర్వాత ఇంట్లో గొడవలు మొదలయ్యాయి. డబ్బు పోగొట్టుకున్న విషయమై భార్యాభర్తల మధ్య మనస్పర్థలు రావడంతో తిరిగి సత్తుపల్లికి వచ్చేశారు. అప్పటికే తీవ్ర మనస్తాపంతో ఉన్న ఆ ఇల్లాలు.. తన ఇద్దరు పిల్లలతో సహా చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడడం హృదయాలను పిండేసింది. పెనుబల్లి మండలంలో ఓ గ్రామానికి చెందిన వ్యక్తి ఈ మధ్య కాలంలో ఆన్లైన్, క్రికెట్ బెట్టింగుల్లో పెట్టుబడులు పెట్టి దాదాపు రూ.2.50 కోట్లు నష్టపోయాడు. పీకల్లోతు అప్పుల్లోంచి బయటపడటం కోసం తీవ్రంగా ప్రయత్నించాడు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపైనా సత్తుపల్లి, కల్లూరు, వేంసూరు మండలాల్లో ఎంతో మంది యాప్ ద్వారా పందేలు కాసి తీవ్రంగా నష్టపోయారు.

పల్లెలనూ తాకిన ఆన్లైన్ మహమ్మారి.. బెట్టింగ్.. ప్రస్తుతం పట్టణాలు, పల్లెలు అనే తేడా లేకుండా 18 నుంచి 40ఏళ్లలోపు వారిని విపరీతంగా ఆకర్షిస్తున్న జాడ్యం ఇది. చెమటోడ్చి సంపాదించడానికి మొగ్గు చూపని యువత ఇలాంటి వ్యాపకాలతో కోటీశ్వరులు కావాలని కలలు కంటున్నారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే కోరికతో స్నేహితుల ద్వారా ఆన్లైన్ ప్రకటనల ప్రలోభాలతో ఈ ఉచ్చులోకి దిగుతున్నారు. జూదం నిర్వాహకులు మొన్నటి ప్రపంచ కప్ క్రికెట్ పోటీలు, ఇటీవల జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలనూ పందేలకు వేదికగా మలుచుకోవడం గమనార్హం. తాజాగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలు సైతం ఈ బెట్టింగ్ వేదిక మీదికి వచ్చి చేరడం గమనార్హం. 'ఏ అభ్యర్థి గెలుస్తాడు? ఏపార్టీ అధికారంలోకి వస్తుంది?' అంటూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జోరుగా బెట్టింగులు కాసినట్లు సమాచారం. సులభంగా డబ్బు సంపాదించాలనే ఆలోచన ఉన్న వారికి ఆన్లైన్ బెట్టింగ్, గ్యాంబ్లింగు సైబర్ నేరగాళ్లు ఎర వేస్తున్నారు. తొలుత కొంత లాభం ఆశ చూపి ఆ తర్వాత కదలకుండా ఉచ్చు బిగించి అందినకాడికి దోచేస్తున్నారు. ధనిక, పేద, మధ్య తరగతి, చిరు వ్యాపారులు, ఉద్యోగులు, యువత అనే తేడా లేకుండా ఎవరో ఒకరు తరచూ మోసపోతూనే ఉన్నారు. బాధితుల్లో అత్యధికులు స్మార్ట్ఫోన్లపై గంటల కొద్దీ సమయం గడుపుతున్న వారే ఉండటం గమనార్హం. తొలుత కొంత నష్టపోతున్న ఆటగాళ్లు మళ్లీ తిరిగి పొందలేకపోతామా..? అన్న ధీమాతో అప్పులు చేసి మరీ ఆటలో గుమ్మరిస్తున్నారు. సులువుగా అప్పు దొరుకుతుండటంతో ఆన్లైన్ రుణ యాప్లను ఆశ్రయిస్తుండటం మరో ఊబిలోకి దిగుతున్నట్లు అవుతోంది. ఇలా తప్పుల మీద తప్పులు చేస్తూ చివరికి తమను తామే కాపాడుకోలేనంత ఉచ్చులోకి వెళ్లిపోతున్నారు. అప్పులు ఇచ్చిన వ్యక్తులు వేధిస్తున్న క్రమంలో డిప్రెషన్ కు లోనవుతున్నారు. అప్పుల బాధ భరించలేక ఆస్తులు అమ్ముకున్న వారు కొందరుంటే ఆత్మ హత్యలకు పాల్పడి జీవితాలను, కుటుంబాలను ఛిద్రం చేసుకుంటున్న వారు లేకపోలేదు. అయితే గుట్టుచప్పుడు కాకుండా ఆన్లైన్ లో సాగిపోతున్న ఈ నయా జూదానికి పోలీసులు సైతం ముకుతాడు వేయలేకపోతున్నారు. ఆస్తులు కోల్పోయి ఆత్మహత్యలు జరిగినప్పుడు మాత్రమే ఇవి వెలుగు చూడటం విచారకరం.

---

## జావేద్ కు సముచిత స్థానం కల్పించాలి

### డిసిసి అధ్యక్షుడికి విద్యార్థి యువజన నాయకులు వినతి

ఖమ్మంటౌన్,మార్చి19(జనంసాక్షి):
గత వారంలో ప్రకటించిన నామినేటెడ్ పదవుల్లో నగర కాంగ్రెస్ అధ్యక్షునిగా జిల్లాలో పార్టీ ని అగ్రస్థానంలో నిలిపేందుకు అహర్నిశలు కృషి చేస్తున్న మహమ్మద్ జావేద్ కు చోటు దక్కకపోవడం బాధాకరమని విద్యార్థి యువజన నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రతి పక్షంలో ఉన్నప్పుడు ప్రజా సమస్యలపై కాంగ్రెస్ గొంతుకగా జావేద్ తనదైన శైలిలో అధికార పార్టీపై విమర్శలు, ఆరోపణలు చేస్తూ స్థానిక ఎమ్మెల్యే, అధికారుల గుండెల్లో రైళ్ళు పరుగెత్తించారని, కేసులు బెదిరింపులు లను సైతం లెక్క చేయకుండా ప్రజా సమస్యలపై వెనక్కు తగ్గకుండా బలమైన కాంగ్రెస్ గొంతును వినిపించారని గుర్తు చేశారు. అలాంటి నికార్సైన నాయకులను పార్టీ గుర్తించకపోవడం బాధాకరమని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు జిల్లాలో ప్రతిపక్ష నాయకులపై బీఆర్ఎస్ చేసిన కుట్రలను సైతం ఎలా ఎదుర్కున్నారో జిల్లా అధ్యక్షునిగా మీకు తెలియంది కాదని అలాంటి కష్టాన్ని సైతం పంటి బిగువున పెట్టుకొని పార్టీని అధికారంలోకి తీసుకు రావడానికి కష్ట నష్టాలు పడ్డారని తీరా పార్టీ అధికారంలోకి వచ్చాక కష్టాన్ని గుర్తించక పోవడం శోచనీయమని అన్నారు. అసెంబ్లీ సీటు ఇస్తారేమో అని ఆశించిన తనకి మున్ముందు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని ఆశపెట్టి నామినేటెడ్ పదవుల్లోనూ ఆయన సేవలు గుర్తించకపోవడం దారుణమని అన్నారు. పార్టీలో ఎప్పటి నుండో పని చేస్తూ పార్టీకే కట్టుబడి ఉన్న నాయకులను గుర్తించి వారికి సరైన స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు.లేదంటే కాంగ్రెస్ యువజన విద్యార్థి నాయకుల తరపున తదుపరి కార్యాచరణకు సిద్ధం అవుతామని హెచ్చరించారు.

## అక్రమ మద్యం పట్టివేత

మునుగోడు మార్చి19(జనంసాక్షి):
మండలపరిధిలోని దుబ్బకాల్వ,రామకృష్ణాపురం, పలివేల గ్రామాలలో భారీగా అక్రమ మద్యం పట్టుకున్నట్లు ఎస్సైవెంకటేశ్వర్లు తెలిపారు.మంగళవారం పోలీస్ సిబ్బందితో కలిసి అక్రమ మద్యంపై దాడులు నిర్వహించినట్లు తెలిపారు.ఇందులో దుబ్బకాల్వ,రామకృష్ణాపురం,పలివేల గ్రామాలలో కిరాణాషాపులో తనిఖీలు నిర్వహించడంతో అక్రమంగా నిలువ ఉన్న మద్యం సీసాలు లభించాయి.అక్రమంగా మద్యం అమ్ముతున్న వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.బెల్టు దుకాణాలు నిర్వహిస్తే చర్యలుతప్పవని హెచ్చరించారు.

## సీ ఏ ఏ అమలు, కవిత అరెస్ట్ : బిజేపి ఎన్నికల వ్యూహం

### ఫ్రీలాన్స్ జర్నలిస్ట్ యం డి. షఫీయుజమ



ఖమ్మం బ్యూరో, మార్చి19(జనంసాక్షి) :
దేశవ్యాప్తంగా సీ ఏ ఏ అమలు కూ శ్రీకారం , తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కూతురు కవిత అరెస్టు , వీటి కన్న ముందు ఎన్నికల బాండ్ వ్యవహారం నేపథ్యాన్ని పరిశీలిస్తుంటే.. రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం మేరకు ఇదంతా రాజకీయ ఎన్నికల వ్యూహం. ఇదిలా ఉండగా గత నాలుగు సంవత్సరాల క్రితమే తొలిసారిగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎన్ అర్ సి పై ప్రకటన చేసినప్పుడు దేశ విదేశాల వ్యాప్తంగా చెలరేగిన ఆందోళనలు ముఖ్యంగా షాహిన్ భాగ్ వేదికగా ముస్లిం మహిళలు చేసిన నిరసన కార్యక్రమాలు అందరికీ గుర్తుండే ఉంటాయి. నేడు ఆ పరిస్థితులు కనిపించడం లేదు. కారణం స్పష్టం.. రేపటి నుండి రంజాన్ ప్రారంభం కాబోతున్న సందర్భంగా సిఏఏ నోటిఫికేషన్ జారీ కావడం.. ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీలు ఆందోళనకు, నిరసనలకు దూరంగా రోజా లకు ప్రత్యేక నమాజులకు దగ్గరగా ఉంటుంటారు. కాబట్టి , సీఏఏ పై ఎలాంటి ప్రతికూల ప్రకటనలు, ఆందోళనలు, నిరసనలు కనిపించడం లేదు. పైగా.. ఎన్నికల సందర్భంగా మత రాజకీయాలకు పాల్పడటం బిజెపికి అలవాటే.. ఈసారి కూడా ఈ ప్రణాళిక తోనే సిఏఏ నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని అందరూ అర్థం చేసుకున్నారు. అందుకే మౌనంగా ఉన్నారు. కాగా తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుమార్తె కవితను ఎన్నికల ముంగిట అరెస్టు చేయటం కూడా ఎవరు సీరియస్ గా తీసుకోవడం లేదు. ఇందులో బీజేపీ చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదని సంకేతనాలే కనిపిస్తున్నాయి. నిజంగా బిజెపికి కవిత అరెస్టు పట్ల చిత్తశుద్ధి ఉండుంటే గత అసెంబ్లీ ఎన్నికల సమయంలోనే కవితను అరెస్టు చేయాల్సింది. అలాకాకుండా ఈ ఎంపీ ఎన్నికల నోటిఫికేషన్.. ముందర కవితను అరెస్టు చేయడం కేవలం రాజకీయ ఎన్నికల వ్యూహం గానే పరిశీలతలతో పాటు బిజెపి, బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు కూడా భావిస్తున్నారు. సుప్రీంకోర్టు ఒత్తిడితో ఎన్నికల బాండ్ వ్యవహారం తెర ముందుకు రావడం అందులో భారతీయ జనతా పార్టీ ఎక్కువగా లబ్ధి పొందటం.. దానితోపాటు ఎక్కడెక్కడా , ఎవరెవరిపై ఈ డి, సీబిఐ దాడులు జరిగాయో, ఆయా కంపెనీలు ఆయా వ్యక్తులు ఎక్కువగా ఎన్నికల బాండ్లను బిజెపి పేరిట కొనుగోలు చేశారని... కనిపిస్తున్న లెక్కలపై ఆందోళన చెందుతున్న భారతీయ జనతా పార్టీ ఈ వ్యవహారాన్ని ప్రజల దృష్టి నుండి మరల్చడానికే.. ఓవైపు సిఏఏ మరోవైపు కవిత అరెస్ట్ ప్రహసనాలను ప్రారంభించిందని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. ప్రతి పార్టీని పాటు చీల్చడం తో పాటు అనేక వ్యవస్థలపై తన నిరంకుశత్వం , నియంతృత్వ వైఖరి అవలంబించడం వల్లనే సుప్రీం ఎన్ని హెచ్చరికలు చేసినప్పటికీ ఎన్నికల బాండ్ వ్యవహారంలో ఎస్బిఐ ... పాలక పక్షాన్ని కాపాడుతున్న తీరు తెన్నులను ఈ ఉదాంతం చక్కని ఉదాహరణగా నిలిచిపోతుంది. దేశంలోనే కాకుండా విదేశాలలో సైతం ప్రముఖ వ్యాపార దిగ్గజాలైన అంబానీ ఆదాని పేర్లు.. ఎస్బిఐ జారీ చేసిన వివరాలలో కనిపించకపోవడం .. ఎస్ బి ఐ ఎంత పారదర్శకంగా వ్యవహరిస్తుందో ఇట్టే అర్థమవుతుంది. ప్రజాస్వామిక దేశాలలో ఏ వ్యవహారం అయినా పారదర్శకంగా ఉండటం ఆయా పాలకుల పార్టీల చిత్తశుద్ధికి, పారదర్శకత్వం కు తార్కరణంగా ఉంటుందని విషయం అందరికీ తెలిసిందే. కొన్ని దేశ అంతర్గత భద్రత కు సంబంధించిన విషయాలు మినహాయిస్తే ప్రతి విషయం ప్రజలకు జవాబుదారీగా ఏ ప్రభుత్వమైనా.. ఏ పాలకులైన ఉండాల్సిందే. 2014 తర్వాత బిజెపి పరిపాలనలో ప్రతిదీ దేశ భద్రతకు, విదేశీ పాలసీలకు అనుగుణంగా మారుస్తూ... ప్రతిదీ అడగడం తప్పుగా నేరంగా భావించబడుతోంది. ఇక దేశవ్యాప్తంగా సి ఏ ఏ అమలు , కవిత అరెస్టు వ్యవహారం , ఎన్నికల బాండ్ ఉదంతం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి బూమ రాంగ్ లా పరిణమించిందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ఇది నిజమా ? కాదా అనేది జూన్ మొదటి వారంలో మనం తెలుసుకోగలం. అప్పటివరకు ఎవరి ఆలోచనలు.. ఎవరి అభిప్రాయాలు.. ఎవరి విశ్లేషణలు వారివే.

# అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా పోషణ పక్షం కార్యక్రమం



మఠ్రిగూడ, మార్చి 19, జనం సాక్షి: మఠ్రిగూడ మండలంలోని తూర్పుతండా అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సూపర్వైజర్ యశోద పిల్లల తల్లులకు, గర్భిణీ స్త్రీలకు ఆహారంలో చిరుధాన్యాలు నేర్చుకోవడం వలన చిరుధాన్యాల లో ఏ విటమిన్ ఉండడం వల్ల తీసుకోవడం ఆరోగ్యానికి ఎంతో మంచిదని అన్నారు. పరిసరాల్లో లభించే కూరగాయలు ఆకుకూరలు పండ్లు కూడా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని అన్నారు. ఆహారం లో చిరుధాన్యాలు చేర్చుకోవాలని అవగాహన కల్పించడం జరిగింది. పోషణ పక్షం లో భాగంగా చిన్నారులను బరువు %డ% ఎత్తులు చూసి తల్లులకు వారి పోషణ గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వి. లక్ష్మి, శోభారాణి, ఆశ వర్కర్, తల్లులు పాల్గొన్నారు.



# నేటి యువత మల్లు స్వరాజ్యం స్ఫూర్తిని కొనసాగించాలి..

తుంగతుర్తి మార్చి 19 (జనం సాక్షి).

సాయుధ రైతాంగ పోరాటంలో మల్లు స్వరాజ్యం పాత్ర మరువలేనిదని ఆమె చూపిన స్ఫూర్తితో నేటి యువత ముందుకెళ్లాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కొలిశెట్టి యాదగిరి రావు అన్నారు. మంగళవారం తుంగతుర్తి మండల కేంద్రంలోని పద్మశాలి భవనంలో స్వరాజ్యం గారి రెండవ వర్ధంతి సభ ఘనంగా నిర్వహించి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తు ప్రజా ఉద్యమాలకు మల్లు స్వరాజ్యం నేటి యువతకు స్ఫూర్తిగా నిలిచారని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో నైజాం సర్కారును మట్టి కరిపించిన వీరనారి అని అన్నారు. దొరల అహంకారాన్ని పాటల ద్వారా చైతన్య పరచడంతో పాటు మహిళా కమాండర్ గా పనిచేస్తూ పేద ప్రజల పక్షాన పోరాటం చేసిందని అన్నారు. 13 సంవత్సర వయసులోనే తుపాకీ చేతబట్టి దొరలకు జాగిర్దారులకు భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడుతూ ఎన్నో నిర్బంధాలను ఎదుర్కొంటూ పోరాటం కొనసాగించిందని అన్నారు. ఆమె ఆశయ సాధన కోసం పనిచేసినప్పుడే ఈ దేశంలో ప్రజాస్వామ్యం మనగడ సాగిస్తుందని అన్నారు. 1978 నుండి 83 వరకు మొదటి సారీ 1983 నుండి 84 వరకు రెండోసారి ఎమ్మెల్యేగా సిపిఎం పార్టీ తరపున పోటీ చేసి గెలిచారని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన మద్యపాన వ్యతిరేక పోరాటంలో మల్లు స్వరాజ్యం ప్రముఖ పాత్ర పోషించారని అన్నారు. అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం రాష్ట్ర జాతీయ స్థాయి నాయకురాలుగా పనిచేసిన అనుభవం ఆమెకు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాసు మండల కమిటీ సభ్యులు ముత్తయ్య విష్ణుమూర్తి సోమయ్య యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# మల్లు స్వరాజ్యం ఆశయ సాధనకు కృషి చేయాలి

## సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి



సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి): తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యురాలు, తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే మల్లు స్వరాజ్యం ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎంవీఎన్ భవన్ లో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం ద్వితీయ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో జరిగిన వీర తెలంగాణ సాయుధ పోరాటంలో మల్లు స్వరాజ్యం కీలక భూమిక పోషించారని అన్నారు.భూమి, భుక్తి , పేద ప్రజల విముక్తి కోసం తుపాకీ చేతబట్టి దొరలు, భూస్వాములు, దేశముఖ్ లకు వ్యతిరేకంగా పోరాటం చేశారని అన్నారు.తన జీవితాంతంప్రజల కోసం పార్టీ కోసం పనిచేశారని అన్నారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై శాసనసభలో ప్రజా సమస్యలపై ప్రశ్నించారని అన్నారు. మహిళల హక్కులకై శాసనసభలో బయట అనేక ఉద్యమాలు నిర్వహించారని గుర్తు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన సారా వ్యతిరేక ఉద్యమంలో చురుకుగా పాల్గొని మద్యపాన నిషేధం బంద్ అయ్యేంతవరకు పోరాటం చేశారనిఅన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా సమగ్ర అభివృద్ధికి ఎంతో కృషి చేశారని కొనియాడారు.మల్లు స్వరాజ్యం జీవితాన్ని స్ఫూర్తిగా నేటి యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, యాదగిరిరావు, సైదులు, గోపి, ఏకలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు నరసింహారావు, వెంకన్న, శ్రీకాంత్, రవి,గోవింద్, నరసయ్య, నాయకులు సాయికుమార్, సుందరయ్య, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీ ఆంజనేయ స్వామికి పూజలు

హుజూర్ నగర్, మార్చి 19 (జనంసాక్షి): మండలంలోని బూరుగడ్డ గ్రామంలో గల శ్రీ ఆది వరాహ లక్ష్మి నరసింహ వేణుగోపాల స్వామి దేవాలయం నందు మంగళవారం క్షేత్రపాలకుడు శ్రీ ఆంజనేయ స్వామి" వారికి పంచామృత అభిషేకము, 108 తమల పాకులచే ఆకుపూజ, గంధ సింధూరము, పానకం, వడపప్పు, పండ్లు, నారికేళము, పులిహోర, వడమాల, ప్రసాద నివేదనలతో పూలదండ అలంకరణ సహిత పూజా కార్యక్రమము జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎంపీ లక్ష్మణరావు, ఆలయ ఛైర్మెన్ గందు సైదులు, ఆలయ అర్చకులు ముదుంబై హరీష్ కుమారా చార్యులు, ముదుంబై మనోహరాచార్యులు, యరగాని పూర్ణ, పోరాల్ల వీరబాబు, ఆలయ సిబ్బంది జి. గోవింద్ రెడ్డి, వై. కిరణ్ గౌడ్, వై. రమేష్, వై. ఉపేందర్, అధిక సంఖ్యలో భక్తులు, భక్తురాండ్లు పాల్గొన్నారు.

# చర్లగూడెం (శివన్న గూడెం) నీలకంఠ రామస్వామి జాతర ఉత్సవ కమిటీ ఎన్నిక



మఠ్రిగూడ, మార్చి 19, జనం సాక్షి: చర్లగూడెం(శివన్న గూడ) నీలకంఠ రామస్వామి జాతర సందర్భంగా ఉత్సవ కమిటీని ఎన్నుకోవడం జరిగింది, 19 మంది తోని ఈ కమిటీని ఎన్నుకోవడం జరిగింది, దేవస్థాన చైర్మన్ గా రాపోలుయాదగిరి, ఉత్సవ కమిటీ సభ్యులుగా చిట్యాల రంగారెడ్డి,జిట్ట యాదమ్మ, ముడిగా నరసింహ, మోర నరసింహ, మాదగోని శ్రీనివాస్ గౌడ్ -చర్లగూడం, ఎరుకల యాదయ్య గౌడ్- చర్లగూడం, అయితగోని వెంకటయ్య గౌడ్-నర్సిరెడ్డి గూడెం,వలప్ప భాస్కర్ గౌడ్-చర్లగూడెం, చిలుకూరు యాదయ్య,సిరి ప్రగడ ఆనందరావు, బోయిన యాదయ్య, మాధగోని సత్తయ్య గౌడ్-నర్సిరెడ్డిగూడెం, కందికంటి శేఖర్-నర్సిరెడ్డిగూడెం,వయిళ్ల సోమయ్య,కాలం శేఖర్, మంచుకొండ వెంకటేశ్వర్లు- తానేదార్పల్లి, చిట్యాల యాదగిరిరెడ్డి,నల్లవోతు కొమరయ్య కమిటీ సభ్యులను గ్రామ పెద్దల సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది, ఈ కార్యక్రమంలో శివన్న గూడెం. చర్లగూడెం నర్సిరెడ్డిగూడెం గ్రామ ప్రజలు, మఠ్రిగూడ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్, మఠ్రిగూడ మాజీ జెడ్పిటిసి మేతరి యాదయ్య. రాంరెడ్డి పల్లి ఎంపీటీసీ వెనమనేని రవీందర్ రావు పాల్గొనడం జరిగింది

# ఘనంగా సీతారాముల మాస కళ్యాణం



సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి): జిల్లా కేంద్రంలోని వేదాంత భజన మందిరంలో మంగళవారం పునర్వసు నక్షత్ర సందర్భంగా సీతారామచంద్ర స్వామి వారికి పంచామృత అభిషేకాలు నిర్వహించారు.అనంతరం పునర్వసు మాస కళ్యాణ మహోత్సవంను కన్నుల పండుగగా నిర్వహించారు. దేవాలయ అర్చకులు ధరూరి సింగరాచార్యులు ఆధ్వర్యంలో ధరూరి రాఘవచార్యుల చేతుల మీదుగా శాస్త్రోక్తంగా కళ్యాణం నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని వేడుకలను తిలకించారు. అమ్మ వారికి, స్వామి వార్లకు తలంబ్రాలు పోశారు.అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు, తదియ ఆరాధన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భజన మందిరం అధ్యక్షులు రాచర్ల వెంకటేశ్వరరావు, కార్యదర్శి నకిరకంటి నాగరాజు, కోశాధికారి సోమా అశోక్, సోమ సుమన్, సోమ ధనుంజయ్, రవి, ఓరుగంటి శేఖర్, కొత్త వెంకన్న, నాగేశ్వరరావు, శీలా శంకర్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మినీ అండర్ పాస్ వద్ద ట్రాఫిక్ కు చెక్

## ఫోర్ వీలర్స్ వెళ్లకుండా స్టాపర్స్ ఏర్పాటు



సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి): జిల్లా కేంద్రంలోని 65వ నెంబర్ జాతీయ రహదారి సర్వీస్ రోడ్డుపై రిజిస్ట్రేషన్ ఆఫీస్ సమీపంలో ఉన్న మినీ అండర్ పాస్ వద్ద ట్రాఫిక్ సమస్యకు ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం ప్రత్యేక చర్యలు చేపట్టారు.ప్రతిరోజు ఉదయం, సాయంత్రం వేళలో మినీ అండర్ పాస్ నుంచి ఫోర్ వీలర్స్, ఆటోలు వెళ్తుండటంతో తీవ్ర ట్రాఫిక్ సమస్యలు ఏర్పడి ద్విచక్ర వాహనదారులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతుండేవారు.దీంతో విషయం తెలుసుకున్న ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం మినీ అండర్ పాస్ నుంచి ద్విచక్ర వాహనాలు మాత్రమే వెళ్లేలా స్టాపర్స్ ను ఏర్పాటు చేసి ఫోర్ వీలర్స్, ఆటోలు వెళ్లకుండా చర్యలు చేపట్టారు.దీంతో అండర్ పాస్ నుంచి రోడ్ దాటేవారికి ట్రాఫిక్ సమస్యలు తొలగి ప్రయాణం సాఫీగా సాగనుంది. మినీ అండర్ పాస్ వద్ద ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు స్టాపర్స్ ఏర్పాటు చేయడం పట్ల వాహనదారులు ప్రజలు ఆనందంగా వ్యక్తం చేస్తూ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాంకు ధన్యవాదాలు తెలిపారు.

# తెలంగాణ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షునిగా చిన్నపంగి నాగరాజు



పెన్ పహాడ్ మార్చి 19 (జనం సాక్షి) : తెలంగాణ ఎమ్మార్పీఎస్ సూర్యాపేట నియోజకవర్గ యువసేన అధ్యక్షులుగా చిన్నపంగి నాగరాజు మాదిగ ఎంపికయ్యారు.మంగళవారం ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ ఆదేశాల మేరకు, యువసేన రాష్ట్ర కోఆర్డినేటర్ మంచాల యాదగిరి ఉత్తర్వుల ప్రకారం సూర్యాపేట నియోజకవర్గ యువసేన అధ్యక్షులుగా చిన్నపంగి నాగరాజు మాదిగ ను నియమిస్తున్నట్లు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చింతా బాబు మాదిగ, జిల్లా అధ్యక్షులు పల్లేటి లక్ష్మణ్ మాదిగ నియామక పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేడి పాపయ్య మాదిగ నాయకత్వాన్ని బలోపేతం చేసి ఏబిసిడి వర్గీకరణ సాధించేవరకు నియోజకవర్గంలో ఉన్న యువతను ఉద్యమంలో భాగస్వాములు అవుతామని పేర్కొన్నారు. మాదిగలు విద్య ఉద్యోగ రాజకీయ ఆర్థిక సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ పోరాడాలని పిలుపునిచ్చారు నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షులు పల్లేటి లక్ష్మణ్ మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి గూడ పురి ఉపేందర్ మాదిగకు,ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర ఉపాధ్యక్షులు కనుక జానయ్య మాదిగ దుబ్బ రమేష్ మాదిగ, వంగాల ఎంకన్న, రావూరి విజయభాస్కర్, బాణాల అబ్రహం, ఎమ్మెస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు మామిడి కృష్ణ,ఒగ్గు వినోద్, తదితరులు పాల్గొన్నారు...

## అవినీతిని కప్పిపుచ్చుకోవటానికి కాంగ్రెస్ వైపు చూపు

### దందాలు చేసినోళ్లను కాంగ్రెస్‌లోని రానివ్వం

### కారేపల్లి మండల కాంగ్రెస్ నాయకులు



కారేపల్లి, మార్చి19 (జనంసాక్షి) :
బీఆర్ఎస్ ప్రభుత్వంలో అవినీతి చేసి దానిని కప్పిపుచ్చు కోవాటినికి అధికార పార్టీవైపు చూస్తున్నారని వారిని రానిచ్చేది లేదని కారేపల్లి మండలం కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. మంగళవారం కారేపల్లిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాశ్ అధ్యక్షతన జరిగిన కార్యకర్తల సమావేశంలో నాయకులు మాట్లాడుతూ పేదలపై పథకాల పేరుతో దందాలు చేసి కమీషన్లు పుచ్చుకున్న ఏ నాయకుడిని కాంగ్రెస్‌లోకి రానివ్వమన్నారు. దళితబంధు, బీసీ బంధుల పేరుతో పేదలైన లబ్ధిదారుల నుండి బీఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున దోపిడికి పాల్పడ్డారని విమర్శించారు. డబ్బులిచ్చిన పేదలకు పథకాలు రాక పోవటంతో వారు తిరగబడుతున్నారని తెలిపారు. బాధిత అగ్రహానికి గురికావల్సి వస్తుందని అధికార కాంగ్రెస్‌లోకి రావటానికి శతవిధాల ప్రయత్నిస్తున్నారన్నారు. అలాంటి వారిని కాంగ్రెస్ పార్టీలోకి రానిచ్చేది లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో కార్యకర్తలు కాపాడుకున్నారని, అధికార ఫలాలు అందగానే వాటిని దక్కించుకోవటానికి కాచుక కూర్చున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ నేతల చేసిన అవినీతి కి విసుగుపుట్టి కాంగ్రెస్‌కు పట్టాకట్టారని, అవినీతి లేని పాలన అందించటానికి కాంగ్రెస్ కృషి చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో సోసైటీ డైరక్టర్ బానోత హీరాలాల్, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సెల్ అధ్యక్షులు మేదరి వీరప్రతాఫ్(టోనీ), వాంకుడోత్ గోపాల్, తాజుద్దీన్, జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, గుగులోత్ భీముడు, దారావత్ వినోద్, సురేందర్ మనియార్, మల్లెల నాగేశ్వరరావు, గుగులోత్ హర్షానాయక్, బోడా సెట్‌రాం, సట్టు వీరభద్రం, పాటి నర్సయ్య, చంద్‌బాషా, గమిడి నర్సింహరావు, తొగరు శ్రీను, హేమ్లానాయక్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాధ బాధిత కుటుంబానికి బియ్యం వితరణ



కారేపల్లి, మార్చి19(జనంసాక్షి) :
రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కారేపల్లి మండలం పోలంపల్లికి చెందిన తేజావత్ రవికుమార్ కుటుంబానికి వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ క్వింటా, టీపీసీసీ మహిళ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. మంగళవారం పోలంపల్లి గ్రామానికి సందర్శించిన కాంగ్రెస్ నాయకులు రవికుమార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు ఆర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ అందించిన బియ్యంను కాంగ్రెస్ జిల్లా నాయకులు బానోత్ రాంమూర్తి బాధిత కుటుంబానికి అందజేశారు. ఈకార్యక్రమంలో పోలంపల్లి మాజీ సర్పంచ్ దారావత్ భద్రునాయక్, మాజీ ఎంపీటీసీ గడ్డం వెంకటేశ్వర్లు, నాయకులు గుగులోత్ కళ్యాణ్, నవీన్, రాంజీ, గోపాల్, వినోద్, వినాయక్, లక్ష్మన్, ధోనీ, రాంసింగ్, ఠాకూర్, వీరన్న, బాధిత కుటుంబ సభ్యులు తేజావత్ లాల్‌సింగ్,దళ్‌సింగ్, భాను, ధన్‌రాజ్,జ్యోతి కౌసల్య తదితరులు పాల్గొన్నారు.

## చెట్ల నరికివేత కొరకు విద్యుత్తు నిలిపివేత

చింతలపాలెం (జనంసాక్షి )
సూర్యాపేట జిల్లా,చింతలపాలెం మండలం, దొండపాడు గ్రామ విద్యుత్ వినియోగదారులకు తెలియజేయునది ఏమనగా రేపు 21-03-2024 లైన్ కింద ఉన్న చెట్ల కొమ్మలను తొలగించుటకు విద్యుత్ నిలిపి వేయబడును కావున ఉదయం 08:00 నుండి 12:30 వరకు విద్యుత్తుకు అంతరాయం కలుగును.కావున విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని విద్యుత్ శాఖ డిపార్ట్మెంట్ కోరింది.

## పార్టీ విడిచి వెళ్లిన నేతలతో బిఆర్ఎస్ పార్టీకి నష్టం లేదు రమావత్ దస్రు నాయక్, తులసి రామ్

కొండమల్లేపల్లి మార్చి 19 జనం సాక్షి :



కొండమల్లేపల్లి మండల కేంద్రంలో మంగళవారం బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రమావత్ దస్రు నాయక్ బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు రమావత్ తులసీరామ్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొండమల్లేపల్లి మండల కేంద్రంలో కొంతమంది అవకాశవాద నాయకులు పార్టీ విడిచి వెళ్లిన నేతలతో బిఆర్ఎస్ పార్టీకి ఎలాంటి నష్టం లేదని అన్నారు దేవరకొండ నియోజకవర్గంలోని కొండమల్లేపల్లి మండలంలో బిఆర్ఎస్ పార్టీ చాలా పటిష్టంగా ఉందని ప్రతి గ్రామంలో వందల వేల సంఖ్యలో కార్యకర్తలు ఉన్నారని కొద్దిమంది నాయకులు పార్టీ వీడినంత మాత్రాన బిఆర్ఎస్ పార్టీకి ఎలాంటి నష్టం లేదన్నారు కాంగ్రెస్ పార్టీపై అప్పుడే ప్రజల్లో వ్యతిరేకత మొదలయిందని అమలకు సాధ్యం కానీ హామీలతో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు మోసం చేసిందని 100 రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేదని కాంగ్రెస్ నేతల గొప్పలు తప్ప అభివృద్ధి లేదన్నారు ఆసరా పెన్షన్లు పెంచుతామని ఎన్నికల్లో హామీలిచ్చి వృద్ధులకు పెన్షన్లు పెంచలేకపోతున్నారని కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు పేరుకే తప్ప అభివృద్ధి శూన్యం అన్నారు ప్రజలందరూ కేసీఆర్ వైపే ఉన్నారని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చూపుతామని కార్యకర్తలు నాయకులు ఎవరు అధైర్య చెందొద్దని గ్రామస్థాయి నుండి పటిష్టంగా ఉన్న బిఆర్ఎస్ పార్టీకి ఓటమి ఒక లెక్క కాదన్నారు త్వరలో మళ్లీ ప్రజలు కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటారని తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్ తో కాంగ్రెస్ నాయకుల పోలికే కాదన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుండెబోయిన లింగం యాదవ్ మాజీ వార్డు సభ్యులు బోడ యాదగిరి యాదవ్ పెద్దిశెట్టి సత్యనారాయణ తోటపల్లి శ్రీనివాస్ రావుల వెంకటయ్య ముడావత్ పాండు నాయక్ కర్నెకంటి రజినీకాంత్ నరేందర్ గోవిందు నాయక్ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు హుజూర్నగర్ లో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

నేరేడుచర్ల (జనంసాక్షి) :
బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు హుజూర్నగర్ పట్టణంలోని శ్రీ లక్ష్మీ ఫంక్షన్ హాల్ లో (మేళ్లచెరువు రోడ్డులో) హుజూర్నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం జరుగుతుందని డిసిసిబి జిల్లా డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి తెలిపారు. మంగళవారం నేరేడుచర్ల పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ హుజూర్నగర్ లో నిర్వహించే సమావేశం సూర్యాపేట జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ,రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్ అధ్యక్షతన జరుగుతుందని, ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి హాజరవుతున్నారని చెప్పారు. సమావేశానికి మండలాల బీఆర్ఎస్ పార్టీ నాయకులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్మన్ చందమల్ల జయబాబు,పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి సైదులు,మండల అధ్యక్షుడు అరిబండి సురేష్ బాబు,సుదర్శన్,ఇనుపాల పిచ్చిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## నేరేడుచర్ల మండలానికి రూ.50 కోట్లు నిధులు మంజూరు చేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

నేరేడుచర్ల (జనంసాక్షి):



తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో నేరేడుచర్ల మండలంలోని వివిధ గ్రామీణ రహదారులకు,మంచినీటి సమస్య పరిష్కారానికి వివిధ శాఖల ద్వారా రూ.50 కోట్ల నిధులు మంజూరు చేశారని నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొనతం చిన్న వెంకటరెడ్డి తెలిపారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామీణ రహదారులకు ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ శాఖ ద్వార నిధులు మంజూరు చేశారని తెలిపారు. మండలంలోని చిల్లపల్లి నుండి ముకుందపురం వరకు 20 కోట్ల రూపాయలు , ఆర్ అండ్ బి శాఖ ద్వారా మంజూరయ్యాయని, నేరేడుచర్ల నుండి దూపాడు రోడ్డుకు 2 కోట్ల రూపాయలు ఆర్ అండ్ బి శాఖ ద్వారా మంజూరు చేశారని చెప్పారు. మండలంలోని వివిధ గ్రామాల సిసి రోడ్డు పనులకు ఎన్ఆర్ఈజీఎస్ ఫండ్స్ ద్వారా 2 కోట్ల 30 లక్షలు రూపాయలు మంజూరయ్యాయని తెలిపారు. వివిధ గ్రామాలకు మంచినీటి కొరత నివారణకు డి ఎం ఎఫ్ టి నిధులు 82 లక్షల రూపాయలతో బోర్లు, మోటార్లు పైపులైన్లకు మంజూరు చేశారన్నారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కట్ట రామారావు , మున్సిపల్ చైర్మన్ బచ్చులకూరి ప్రకాష్ , మండల జడ్పిటిసి రాపోలు నరసయ్య , చిల్లేపల్లి పిఎసిఎస్ చైర్మన్ రమణారెడ్డి, నీటి సంఘం మాజీ చైర్మన్ పారుపల్లి సత్యనారాయణ, మండల నాయకులు కొనేటి జ్యోతి బాబు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు వూట్కూరి భార్గవ సైదులు , మత్స్య శాఖ అధ్యక్షుడు మామిడి వెంకటేశ్వర్లు , పిఎసిఎస్ డైరెక్టర్ తాల్ల సురేష్ రెడ్డి, చింత మల్ల సైదులు , మేడారం గ్రామ శాఖ అధ్యక్షుడు కట్ట కృష్ణారావు, నల్లమల రాకేష్ , భారీ సోమన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఎఫ్ ఎస్ టి ఎస్ ఎస్ టి బృందాలు తనిఖీలను క్షుణంగా చేపట్టాలి

నలగొండ బ్యూరో, మార్చ్ 20,(జనం సాక్షి)
పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఏర్పాటుచేసిన ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి బృందాలు తనిఖీలను క్షుణ్ణంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన అన్నారు. మంగళవారం ఉదయాదిత్య భవన్లో ఎఫ్ ఎస్ టి,ఎస్ ఎస్ టి బృందాలకుద్దేశించి నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఎఫ్ ఎస్ టి బృందాలు ఒకే చోట ఉండకుండా క్షేత్రస్థాయిలో ఒక చోట నుండి మరోచోటికి వెళ్తూ తనిఖీలు నిర్వహించాలని పేర్కొన్నారు
ముఖ్యంగా వాహనాల తనిఖీలలో భాగంగా అనుమతులు తీసుకున్నది, లేనిది, అదే విధంగా ర్యాలీల అనుమతులు, ఇతర అనుమతులను పరిశీలించాలని, వాహనాల తనిఖీలో భాగంగా క్షుణ్ణంగా తనిఖీలు చేయాలని చెప్పారు.
ఎన్నికలకు సంబంధించి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి బృందాల పైన ఎక్కువగా ఆధారపడి ఉంటుందని చెప్పారు.
అందువల్ల ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి బృందాలు తనిఖీలను జాగ్రత్తగా నిర్వహించాలని పునరుద్ఘాటించారు. ఎక్కడైనా నగదు స్వాధీనం చేసుకున్నప్పుడు సంబంధిత పోలింగ్ స్టేషన్లో సీసీటీవీ కెమెరా నియంత్రణలో ఉంచాలని , నగదు స్వాధీనం చేసుకున్న విషయాన్ని తక్షణమే జిల్లాస్థాయి గ్రీవెన్స్ కమిటీకి తెలియజేయాలని తెలిపారు. బృందాలు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో భాగంగా చేయవలసిన పనులు, చేయకూడని వాటిని క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని, ఎలాంటి సందేహాలు లేకుండా విధులు నిర్వహించాలని కోరారు.జిల్లా ఎస్పీ చందనా దీప్తి మాట్లాడుతూ అనుమానం వచ్చినచోట ఎస్ ఎస్ టి బృందాలు మొత్తం సంఘటనను వీడియోగ్రఫీ చేయాలన్నారు. బృందాలు నిష్పక్షపాతంగా ఎన్నికల విధులు నిర్వహించాలన్నారు. ఎన్నికల విధులకు నియమించబడిన అన్ని బృందాలు చెక్ పోస్టులలో అందుబాటులో ఉండాలని తెలిపారు. ఒక్కోసారి ఎఫ్ఎస్ టి నివేదిక ఆధారంగానే ఎఫ్ఐఆర్ బుక్ చేయడం జరుగుతుందని తెలిపారు .
రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచందర్, డిఆర్ఓ డి. రాజ్యలక్ష్మి, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, ఏఆర్వోలు, ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి బృందాలు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

